


Truth of News
RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్: మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 172 | సోమవారం 08 డిసెంబర్ 2025 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

## త్వరలోనే విశాఖలో
# ఆధునిక సైక్లింగ్ ట్రాక్‌లు

- సీఎం చంద్రబాబు
- విశాఖలో ఫుట్‌పాత్‌లు, పచ్చదనంపై ఓ సంస్థ ప్రశంసలు
- బెంగళూరుతో పోలుస్తూ వైజాగ్‌ను కొనియాడిన సంస్థ
- నగరంలో సైక్లింగ్ లేన్లు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- ట్వీట్‌కు సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు



అమరావతి- సూర్య వాస్తవం, డిసెంబర్ 07

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు విశాఖపట్నం నగర అభివృద్ధిపై కీలక ప్రకటన చేశారు. నగరంలో త్వరలోనే ఆధునిక సైక్లింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. 'సివిక్ అప్పోజిషన్ ఆఫ్ ఇండియా' అనే సంస్థ ఎక్స్ వేదికగా చేసిన ఓ పోస్టుకు బదులిస్తూ సీఎం ఈ హామీ ఇచ్చారు. విశాఖ నగరంలో పాదచారులకు అనువుగా ఉన్న ఫుట్‌పాత్‌లు, ఆహ్లాదాన్ని పంచే పచ్చదనాన్ని ఆ సంస్థ ప్రశంసించింది. ఈ విషయంలో బెంగళూరు కంటే విశాఖ ఎంతో మెరుగ్గా ఉందని పేర్కొంది. సరైన వసతులు కల్పిస్తే దేశంలో తదుపరి ఐటీ హబ్‌గా ఎదిగే సత్తా విశాఖకు ఉందని అభిప్రాయపడింది. ఇదే స్ఫూర్తితో నగరంలో సైక్లింగ్ లేన్లను కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లను ట్యాగ్ చేస్తూ కోరింది.

ఈ ట్వీట్‌పై సీఎం చంద్రబాబు సానుకూలంగా

- మిగతా 2లో..

# గోవాలో ఘోరం

- బగా నైట్ క్లబ్‌లో అగ్ని ప్రమాదం
- 25 మంది మృతి.. ఆగురుగురికి గాయాలు
- మేనేజర్‌తో పాటు పలువురి అరెస్ట్
- సిలిండర్ పేలుడు అనుమానం
- ఫైర్ సేఫ్టీ నిబంధనలు ఉల్లంఘన?
- రాష్ట్రపతి, ప్రధాని సానుభూతి
- భద్రతా లోపం.. ప్రభుత్వ వైఫల్యం : రాహుల్ గాంధీ



దేశంలో సంస్కృతి, సాంప్రదాయం పాటించటం లేదని హిందూత్వమూకలు రెచ్చిపోతున్నారు. అలాంటి నిబంధనలు, ఆంక్షలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మచ్చుకైనా కనిపించవు. తాజాగా బీజేపీ పాలిత రాష్ట్రమైన గోవాలో ఘోరం జరిగింది. నైట్‌క్లబ్‌లో మత్తు ,చిందుల్లో మునిగి తేలిన వారి ప్రాణాలను హరించింది. రెప్ప పాటులో అగ్నికీలల్లో చేసిన ఆర్తనాదాలు కాస్త అరణ్యరోదనలా మారాయి. అమాంతంగా 25 మందిని అగ్గి మింగేయటంతో..వారంతా మాంసం ముద్దల్లా మారిపోయారు.

2లో



## పవన్ కల్యాణ్‌కు 'అభినవ కృష్ణ దేవరాయ' బిరుదు

- ఉడుపి పీఠాధిపతి సుగుణేంద్ర స్వామీజీ చేతుల మీదుగా సత్కారం

బెంగళూరు- సూర్య వాస్తవం, డిసెంబర్ 07

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అరుదైన గౌరవం లభించింది. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉడుపిలో ఆయనకు 'అభినవ కృష్ణ దేవరాయ' అనే

- మిగతా 2లో..



## ఈ పవిత్ర భూమిలో అడుగుపెట్టడం
# నన్ను ముగ్ధుడ్ని చేసింది

- ఉడుపి క్షేత్రాన్ని సందర్శించిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- భారతదేశ ఆధ్యాత్మిక శక్తి కేంద్రం ఉడుపి అని అభివర్ణించిన వైనం
- బృహత్ గీతోత్సవంలో పాల్గొని భగవద్గీత సందేశాన్ని స్మరించుకున్న పవన్
- శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ ఆధ్వర్యంలోని కార్యక్రమాలపై ప్రశంసలు

2లో

## నిన్నటి వరకు ఒక లెక్క...రేపటి గ్లోబల్ సమ్మిట్ తర్వాత
# మరో లెక్క

- కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల పాలన పూర్తి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సందేశం
- హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు సర్వం సిద్ధం
- యువతకు కొలువులు, రైతులకు దన్ను, మహిళలకు భరోసా ఇచ్చామన్న ముఖ్యమంత్రి
- తెలంగాణను దేశ గ్రోత్ ఇంజిన్‌గా మార్చడమే లక్ష్యమని స్పష్టీకరణ
- గ్లోబల్ సమ్మిట్ తర్వాత తెలంగాణలో కొత్త లెక్క మొదలవుతుందని వ్యాఖ్య

హైదరాబాద్- సూర్య వాస్తవం, డిసెంబర్ 07

సోమవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న ప్రతిష్ఠాత్మక 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు హైదరాబాద్ నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. ఫ్యూచర్ సిటీ వేదికగా జరిగే ఈ సదస్సు కోసం దేశ, విదేశాల నుంచి ప్రతినిధులు తరలివస్తుండటంతో నగరం



ఆధునిక హంగులను సంతరించుకుంది. ఈ కీలక తరుణంలో,

- మిగతా 2లో..



సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

## ప్రవాసాంధ్రులను గుండెల్లో
# పెట్టుకుని చూసుకుంటాం..

- మా కుటుంబానికి మీరు కొండంత బలం: మంత్రి లోకేశ్
- ప్రతిపక్షంలో అండగా నిలిచిన ప్రవాసులను గుండెల్లో పెట్టుకుంటామన్న లోకేశ్
- కూటమి ప్రభుత్వ లక్ష్యం 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమన్న మంత్రి
- చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టేది లేదని వ్యాఖ్య...
- ఏపీని స్పీడ్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా మారుస్తామన్న లోకేశ్
- స్పీడ్ కు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్ గా మారిందన్న మంత్రి
- విదేశాల్లో ఉన్న తెలుగువారికి ఏ కష్టం వచ్చినా ఏపీ ఎన్ఆర్టీ అండగా ఉంటుందన్న మంత్రి
- డల్లాస్ తెలుగు డయాస్పోరా సమావేశంలో పాల్గొన్న మంత్రి లోకేశ్

అమరావతి- సూర్య వాస్తవం, డిసెంబర్ 07

ప్రతిపక్షంలో అండగా నిలిచిన ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం, మా కుటుంబానికి మీరు కొండంత బలం ఇచ్చారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. అమెరికా డల్లాస్ లోని కర్టిస్ కల్ వెల్ సెంటర్ లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా శ్రీ హరిహరపీఠం వేదపండితులు మంత్రి లోకేశ్ కు వేదాశీర్వచనాలు అందించారు. అనంతరం ప్రవాసాంధ్రులను ఉద్దేశించి మంత్రి లోకేశ్ ప్రసంగిస్తూ....



ఈ సమావేశానికి విచ్చేసిన నాకు ప్రాణసమానమైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, జనసేన, బీజేపీ కార్యకర్తలకు నా హృదయపూర్వక నమస్కారాలు. నేను అమెరికాలో నాలుగేళ్లు అండర్ గ్రాడ్యుయేషన్ చేశాను. రెండేళ్లు వాషింగ్టన్ డీసీలోని వరల్డ్ బ్యాంక్ లో పనిచేశాను. మరో రెండేళ్లు స్టాన్ ఫోర్డ్ లో ఎంబీయే చేశాను.

- మిగతా 3లో..

# త్వరలోనే విశాఖలో ఆధునిక సైక్లింగ్ ట్రాక్‌లు

(మొదటిపేజీ తరువాయి)

స్పందించారు. “విశాఖలో నడకకు అనువైన ఫుట్‌పాత్‌లు, పెరిగిన పచ్చదనం నగరవాసులకు, పర్యాటకులకు మంచి అనుభూతిని పంచుతున్నందుకు సంతోషంగా ఉంది. నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కట్టుబడి ఉన్నాం. ఈ దిశగా త్వరలోనే సైక్లింగ్ ట్రాక్‌లను కూడా ప్రారంభిస్తాం” అని ఆయన తన సమాధానంలో పేర్కొన్నారు.

# పవన్ కల్యాణ్‌కు ‘అభినవ కృష్ణ దేవరాయ’ బిరుదు

## - ఉడుపి పీఠాధిపతి సుగుణేంద్ర స్వామీజీ చేతుల మీదుగా సత్కారం

**బెంగళూరు– సూర్య వాస్తవం, డిసెంబర్ 07**

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు అరుదైన గౌరవం లభించింది. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉడుపిలో ఆయనకు ‘అభినవ కృష్ణ దేవరాయ’ అనే బిరుదును ప్రదానం చేశారు. కర్ణాటకలోని ఉడుపి పర్యాయ పుట్టిగే శ్రీకృష్ణ మఠం ఆధ్వర్యంలో నిర్వహించిన బృహత్ గీతోత్సవ కార్యక్రమంలో మఠాధిపతి శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ ఈ బిరుదును పవన్ కల్యాణ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, భగవద్గీత ప్రాముఖ్యత, ధర్మం, తన రాజకీయ ప్రయాణం గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి తాను ఉప ముఖ్యమంత్రిగానో, ప్రజాసేవకుడిగానో రాలేదని, ధర్మాన్ని అన్వేషించే ఒక వినయపూర్వక సాధకుడిగా మాత్రమే వచ్చానని పవన్ స్పష్టం చేశారు. సరైన పాలన, సేవ, బాధ్యతలతో కూడిన ప్రతి చర్యే నిజమైన నాయకత్వానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు ముందు తాను కూడా అర్జునుడిలాంటి సందిగ్ధతను ఎదుర్కొన్నానని గుర్తుచేసుకున్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే రాష్ట్ర సమగ్ర శ్రేయస్సే ముఖ్యమని, ధర్మాన్ని అనుసరించే కేవలం 21 స్థానాలకే పరిమితమయ్యానని వివరించారు.

భగవద్గీత అనేది కేవలం ఒకసారి చదివి, ఎర్ర వస్త్రంలో చుట్టి పూజాగదిలో పెట్టే గ్రంథం కాదని పవన్ అన్నారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి నిర్ణయంలో, ప్రతి గందరగోళంలో, ప్రతి అంతర్గత పోరాటంలో గీత మనతోనే నడుస్తుందని, మన కురుక్షేత్రాల్లో స్థిరమైన తోడుగా నిలుస్తుందని తెలిపారు. నేటి తరం యువత నిరంతరం సమాచార వెల్లువ, కెరీర్ ఒత్తిడి, గుర్తింపు సంక్షోభం, వైఫల్య భయాలు వంటి ఆధునిక కురుక్షేత్రాలను ఎదుర్కొంటోందని, వారికి అత్యంత అవసరమైన మానసిక బలం, భావోద్వేగ నిలకడను గీత అందిస్తుందని అభిప్రాయపడ్డారు. మన కర్మభూమి ఎన్నో దండయాత్రలను తట్టుకుని నిలబడింది ఆయుధాలు లేదా సంపదతో కాదని, ధర్మాన్ని సజీవంగా ఉంచిన గ్రంథాలు, సంప్రదాయాలు, సాధువులు, పవిత్ర సంస్థల వల్లేనని పవన్ ఉద్ఘాటించారు. ఐన్‌స్టీన్ నుంచి ఓపెన్‌హైమర్ వరకు ఎందరో ప్రపంచ మేధావుల ఆలోచనలను గీత శతాబ్దాలుగా ప్రభావితం చేస్తోందని గుర్తు చేశారు. ఉడిపి వంటి పుణ్యక్షేత్రాల్లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు సమావేశమైనప్పుడు ‘వసుధైక కుటుంబం’ అనే ప్రాచీన భారతీయ దార్శనికతకు జీవం పోస్తారని, ఇదే నేడు ప్రపంచానికి భారత్ అందిస్తున్న సందేశమని వివరించారు. జగద్గురు మధ్వాచార్యుల శాశ్వత వారసత్వం ద్వారా మన ఆధ్యాత్మిక సంపదను కాపాడిన వారిని స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.

# ఈ పవిత్ర భూమిలో అడుగుపెట్టడం నన్ను ముగ్ధుడ్ని చేసింది

- ఉడుపి క్షేత్రాన్ని సందర్శించిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- భారతదేశ ఆధ్యాత్మిక శక్తి కేంద్రం ఉడుపి అని అభివర్ణించిన వైనం
- బృహత్ గీతోత్సవంలో పాల్గొని భగవద్గీత సందేశాన్ని స్మరించుకున్న పవన్
- శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ ఆధ్వర్యంలోనికార్యక్రమాలపై ప్రశంసలు

**బెంగళూరు– సూర్య వాస్తవం, డిసెంబర్ 07**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కర్ణాటకలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఉడుపిని సందర్శించారు. ఈ పవిత్ర భూమి భారతదేశపు ఆధ్యాత్మిక శక్తి కేంద్రమని ఆయన అభివర్ణించారు. శ్రీకృష్ణుడు నిత్యం కొలువై ఉండే ఈ నేలపై అడుగుపెట్టడం తన అదృష్టమని పేర్కొన్నారు.



బృహత్ గీతోత్సవం శుభ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు కోరుకోవడానికి ఇక్కడికి వచ్చానని తెలిపారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. “శ్రీకృష్ణుడు కొలువైన, ముఖ్యప్రాణ హనుమంతుడు శాశ్వత సంరక్షకుడిగా నిలిచిన, జగద్గురు మధ్వాచార్యులు తన జ్ఞానంతో ఎందరినో చైతన్యపరిచిన పవిత్ర భూమి ఉడిపి. మన నాగరికతకు ఆత్మలాంటి భగవద్గీత సందేశాన్ని జరుపుకునేందుకు భక్తులతో కలవడం ఆనందంగా ఉంది” అని తెలిపారు. శ్రీ సుగుణేంద్ర తీర్థ స్వామీజీ దార్శనిక మార్గదర్శకత్వంలో ఈ పవిత్ర భూమి చారిత్రక ఆధ్యాత్మిక ఉద్యమాలకు సాక్షిగా నిలుస్తోందని పవన్ ప్రశంసించారు. కోటి భగవద్గీత చేతిరాత ప్రాజెక్టు నుంచి లక్ష కంఠ పారాయణం వరకు చేపట్టిన కార్యక్రమాలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి స్ఫూర్తినిస్తున్నాయని కొనియాడారు. భగవద్గీత సందేశం మన చర్యలకు మార్గనిర్దేశం చేసి, సమాజాన్ని బలోపేతం చేసి, జాతీయ స్ఫూర్తిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. అనంతరం జై శ్రీ కృష్ణ, జై హనుమాన్, జై హింద్ అంటూ తన సందేశాన్ని ముగించారు.

# గోవాలో ఘోరం

- బగా నైట్ క్లబ్‌లో అగ్ని ప్రమాదం
- 25 మంది మృతి.. ఆగురురుగురికి గాయాలు
- మేనేజర్‌తో పాటు పలువురి అరెస్ట్
- సిలిండర్ పేలుడు అనుమానం
- ఫైర్ సేఫ్టీ నిబంధనలు ఉల్లంఘన?
- రాష్ట్రపతి, ప్రధాని సానుభూతి
- భద్రతా లోపం.. ప్రభుత్వ వైఫల్యం : రాహుల్ గాంధీ

**గోవా – సూర్య వాస్తవం, డిసెంబర్ 07**

దేశంలో సంస్కృతి, సాంప్రదాయం పాటించటం లేదని హిందూత్వమూకలు రెచ్చిపోతున్నారు. అలాంటి నిబంధనలు, ఆంక్షలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మచ్చుకైనా కనిపించవు. తాజాగా బీజేపీ పాలిత రాష్ట్రమైన గోవాలో ఘోరం జరిగింది. నైట్‌క్లబ్‌లో మత్తు ,చిందుల్లో మునిగి తేలిన వారి ప్రాణాలను హరించింది. రెప్ప పాటులో అగ్నికీలల్లో చేసిన ఆర్తనాదాలు కాస్త అరణ్యరోదనలా మారాయి. అమాంతంగా 25 మందిని అగ్గి మింగేయటంతో..వారంతా మాంసం ముద్దల్లా మారిపోయారు.ఆ నైట్‌క్లబ్‌లో కనీస భద్రతాచర్యలు లేవని తేలింది. దీన్ని బట్టి చూస్తే ప్రజల ప్రాణాలంటే బీజేపీ పాలకులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో స్పష్టమవుతోంది. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందాన దర్యాప్తు చర్యలు ఉపక్రమించటం కామన్ అయిపోయింది.

**ఏం జరిగిందంటే..?**

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోవా రాజధాని పానాజీకి 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న అర్పోరా గ్రామంలోని పర్యాటక కేంద్రం బగా బీచ్ సమీపంలో గల బిర్చ్ బై రోమియో లేన్ క్లబ్‌లో శనివారం అర్థరాత్రి అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నది. ఈ ప్రమాదంలో 25 మంది మృతి చెందారు. వీరిలో నలుగురిని పర్యాటకులు, 14 మంది స్టాఫ్ మెంబర్స్‌గా గుర్తించారు. మిగతా ఏడుగురి వివరాలు తెలియాల్సి ఉన్నది. మరో ఆరుగురుకి గాయాలయ్యాయి. వారికి ఆస్పత్రిలో చికిత్స అందుతున్నది. అగ్ని ప్రమాద ఘటనకు గల కారణం ఇంకా పూర్తి స్పష్టంగా తెలియలేదు. అయితే సిలిండర్ పేలుడు జరిగి ఉండొచ్చని పోలీసులు ప్రాథమికంగా చెప్తున్నారు. మొదటి అంతస్తులో డ్యాన్స్ ఫ్లోర్ వైపు నుంచి మంటలు మొదలయ్యాయని కొంత మంది ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. మృతుల కుటుంబీకులు ఆర్తనాదాలతో ఆస్పత్రుల్లోని మార్చురీల వద్దకు చేరుకున్నారు. వీకేండ్‌కు వెళ్లి ప్రాణాలు కోల్పోయారంటూ కన్నీరుమున్నీరుగా విలపించారు.

**చేతులు కాలాక..**

ఈ ప్రమాదానికి సిలిండర్ పేలుడు కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా ఈ ఘటనపై గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించారు. నైట్‌క్లబ్ యజమానులపై ఎఫ్ఐఆర్ నమోదైందని గోవా సీఎం తెలిపారు. వారిపై అరెస్ట్ వారెంట్ జారీ అయిందనీ, క్లబ్ మేనేజర్‌తో పాటు మరికొందరు ఇప్పటికే అరెస్ట్ అయ్యారని వివరించారు. క్లబ్‌కు సరైన ఫైర్ సేఫ్టీ అనుమతులు లేవని ప్రాథమిక విచారణలో తేలినట్టు చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించిన క్లబ్ యాజమాన్యం మాత్రమే కాకుండా.. అనుమతులిచ్చిన అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

ప్రమాద ఘటనపై రాష్ట్రపతి ముర్మ, ప్రధాని మోడీ ఎక్స్ వేదికగా స్పందించారు. రాష్ట్రపతి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సానుభూతిని తెలిపారు. ఈ ఘటనపై విచారం వ్యక్తం చేసిన మోడీ.. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్ఆర్ఎఫ్) నుంచి మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడినవారికి రూ.50 వేల చొప్పున పరిహారాన్ని ప్రకటించారు.

అగ్నిప్రమాదంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మృతులు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఘటన ప్రమాదం మాత్రమే కాదనీ, భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల జరిగిన ప్రభుత్వ నేరపూరిత వైఫల్యం (క్రిమినల్ ఫెయిల్యూర్) అని వివరించారు. ఈ ఘటనలో స్పష్టమైన, పారదర్శక విచారణ జరగాలని ఆయన డిమాండ్ చేశారు.

## నిన్నటి వరకు ఒక లెక్క...రేపటి గ్లోబల్ సమ్మిట్ తర్వాత

# మరో లెక్క

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ‘ఎక్స్’ వేదికగా ప్రజలకు హృదయపూర్వక సందేశాన్ని అందించారు. తెలంగాణ ప్రగతి ప్రస్థానాన్ని వివరిస్తూ, భవిష్యత్ కార్యాచరణపై స్పష్టతనిచ్చారు. “జాతి కోసం... జనహితం కోసం... గొప్ప కలలు కనాలంటే ధైర్యం ఉండాలి... గొప్ప కార్యాలు చేయాలంటే మహా సంకల్పం కావాలి” అంటూ తన సందేశాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి, గత రెండేళ్లుగా అహర్నిశలు శ్రమించి తెలంగాణను ప్రగతి శిఖరాలపై నిలబెట్టేందుకు తపించానని పేర్కొన్నారు.

గత పాలకుల నిర్లక్ష్యంతో శిథిలమైన వ్యవస్థలను సరిదిద్ది, నిరుద్యోగ యువతకు కొలువుల జాతరతో కొత్త భరోసా కల్పించామని తెలిపారు. రుణభారంతో కుంగిపోయిన రైతులకు అండగా నిలిచి దేశానికే ఆదర్శంగా నిలిచామని గుర్తుచేశారు. ఆడబిడ్డల ఆకాంక్షలకు ఆర్థికంగా చేయూతనివ్వడంతో పాటు, కేవలం కొద్దిమందికే పరిమితమైన వ్యాపార రంగాన్ని బలోపేతం చేశామని వివరించారు. సామాజిక న్యాయం తమ ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేస్తూ, బలహీన వర్గాల వందేళ్ల ఆకాంక్ష అయిన కులగణన చేపట్టామని, మాదిగ సోదరుల దశాబ్దాల ఉద్యమానికి ఎస్సీ వర్గీకరణ ద్వారా న్యాయం చేశామని తెలిపారు. విద్యను బతుకుదెరువుకు బ్రహ్మాస్త్రంగా భావించి, ‘యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల’ నిర్మాణానికి పునాదులు వేశామని, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు.

స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వం అనే మూల సిద్ధాంతాలతో ముందుకు సాగుతూ, ప్రజాకవి అందెశ్రీ రచించిన ‘జయ జయహే తెలంగాణ’ గీతానికి రాష్ట్ర అధికారిక గీతంగా గుర్తింపునిచ్చామని చెప్పారు. ఈ రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రస్తావిస్తూ, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నధాన్యాలకు రూ.500 బోనస్, కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చే పథకాలు తమ పాలనకు నిదర్శనాలని అన్నారు.

కేవలం నేటి అవసరాలు తీర్చడమే కాకుండా, 2047 నాటికి స్వతంత్ర భారతావని వందేళ్ల మైలురాయికి చేరేనాటికి తెలంగాణ ఎలా ఉండాలనే దానిపై లోతైన అధ్యయనంతో ఒక మార్గదర్శక పత్రాన్ని సిద్ధం చేశామని వెల్లడించారు. “గత పాలకులు కలలో కూడా ఊహించని విజన్‌కు ప్రాణం పోసి, #TelanganaRising ప్రణాళికలతో ప్రపంచ వేదికపై రీసౌండ్ చేయడానికి సిద్ధమయ్యాం. నిన్నటి వరకు ఒక లెక్క... రేపటి గ్లోబల్ సమ్మిట్ తర్వాత మరో లెక్క” అని సీఎం తన పోస్ట్‌లో పేర్కొన్నారు. రాష్ట్రంలోని నాలుగు కోట్ల ప్రజలు ఇచ్చిన ఓటు, వారి ఆశీర్వాదాలే తనకు ధైర్యాన్ని, సంకల్పాన్ని ఇచ్చాయని, వారి ప్రేమాభిమానాలే తనకు సర్వస్వమని తెలిపారు. “తెలంగాణ నాకు తోడుగా ఉన్నంత వరకు... ఈ గొంతులో ఊపిరి ఉన్నంత వరకు... ‘%ఉజూూచీ– +ూచీూ =×ూ×చీ+%’కు తిరుగు లేదు” అని తన సందేశాన్ని ముగించారు.

# టీటీడీ లక్ష్యాలకు వైసీపీ అడ్డంకులు

- “యాజులూ”.. ఇవేం పనులు!
- వేద పారాయణదార్ పోస్టుల తుది ఫలితాల్లో ప్లాన్ ఏ, బి, సి అమలుకు ప్రణాళిక
- ఆదివారం సాయంత్రం అంతర్ రాష్ట్ర పండితుడి ఇంట్లో వైసీపీ బ్యాచ్ భేటీ
- ఓ పండితుడి అత్యుత్సాహంతో బట్టబయలైన గోవిందరాజన్ బ్యాచ్ ఎత్తుగడ

**తిరుపతి– సూర్య వాస్తవం, డిసెంబర్ 07**



టీటీడీలో వైసీపీ ఛాయలు కనిపించకూడదన్న లక్ష్యంతో ఓవైపు చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి చరిత్రత్మక ప్రణాళికలతో ముందుకు వెళ్తుంటే.., మరోవైపు వారి లక్ష్యాలను దెబ్బకొట్టేందుకు వైసిపి బ్యాచ్ ప్లాన్లు మీద ప్లాన్లు వేస్తూ తమదైన శైలిలో ప్రణాళికలు రచిస్తున్నాయి. టీటీడీలో సుదీర్ఘ అనుభవం, కిందిస్థాయి ఉద్యోగులను భయ భ్రాంతులకు గురిచేయగల నైపుణ్యం, ఉన్నతాధికారుల ఆదేశాలకు వక్రభాష్యాలు జోడిస్తూ ఫైలు నడపడంలో ఉన్న చతురత ఫలితంగా వైసిపి బ్యాచ్ అడుగడుగునా టిటిడి ఉన్నత అధికారుల లక్ష్యాలకు గండి కొట్టే ప్రయత్నాలను ఏమాత్రం ఆపడం లేదు.

**“స్లీపర్ సెల్స్”లా వైసీపీ బ్యాచ్**

టీటీడీలో ప్రభుత్వం అనేక సంస్కరణల చర్యలు ప్రారంభించినప్పటికీ.. వారికి ఎదురీదేందుకు “స్లీపర్ సెల్స్”లా గోవింద రాజన్ వర్గం పనిచేస్తోందని వైకాపా బాధిత పండిత వర్గం ఆరపిస్తోంది.

ఇటీవల మాజీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి కూడా గతంలో టీటీడీ మొత్తం తన ఆధీనంలో ఉన్నట్లు పేర్కొనడం, ప్రస్తుతం పండితుల ఆరోపణలకు బలం చేకూరుతోంది. హైయర్ వేదిక్ స్టడీస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ దువ్వూరి ఫణి యాజులు, గోవింద రాజన్, విభీషణ శర్మల తీరుతో సంస్థ ప్రయోజనాలు తమిళనాడు వారికి మళ్లించే ప్రయత్నం జరుగుతోందన్నది వీరి ప్రధాన ఆరోపణ. ఇటీవల జరిగిన వేద పారాయణదార్ ఇంటర్వ్యూల్లో తిరుపతి చుట్టుపక్కల తిరుమల ధర్మగిరి, జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, వేద విశ్వవిద్యాలయంలో.. అనేకమంది వేద పండితులు ఉన్నప్పటికీ.. వారిని కాదని, గోవిందరాజన్ సూచన మేరకు ఫణి యాజులు తమిళనాడులోని చెన్నై, చిదంబరం తదితర ప్రాంతాల నుంచి ఎగ్జామినర్లను పిలిపించినట్లు వారీ ద్వారానే ఇంటర్వ్యూలు పూర్తి చేసినట్లు తెలుగు ప్రాంత బ్రాహ్మణులు ఆరోపిస్తున్నారు.

**ప్లాన్ ఏ,బీ,సీ అమలకు ప్రణాళిక**

వేద పారాయణదార్ ఉద్యోగాల్లో తుడి ఫలితాలు అన్ని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు వైసిపి బ్యాచ్ ప్లాన్ ఏ,బీ,సీ అమలుకు ప్రణాళికలు రచిస్తోంది. ఇందుకోసం ఆదివారం సాయంత్రం నగరంలోని లీలామహల్ కూడలి సమీపంలో ఉన్న ఓ అంతర్రాష్ట్ర పండితుడి ఇంట్లో వైసీపీ బ్యాచ్ సమావేశం కావడం గమనార్హం. “తుది ఫలితాలన్నీ మనం అనుకున్నట్లు వస్తాయి. ఎవరు ఆందోళన పడాల్సిన అవసరం లేదు. హైయర్ వేదిక్ స్టడీస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ గా యాజులు కానీ, విభీషణశర్మ గాని ఉంటారు. అన్ని వ్యవహారాలు వారు చూసుకుంటారు. మన వాళ్లకు ఎలాంటి ఆవేదన అవసరం లేదు”. ఇదీ.. ఆదివారం నాటి సాయంత్రం సమావేశ సారాంశం.

**పండితుడి అత్యుత్సాహంతో.. వాట్సాప్ మెసేజ్**

ఆదివారం నాటి సమావేశంలో జరిగిన చర్చ సారాంశాన్ని.. అంతర్ రాష్ట్రానికి చెందిన ఓ పండితుడు అత్యుత్సాహంతో తమిళ భాషలో మెసేజ్ రూపంలో వాట్సాప్ ద్వారా పంపించాడు. ఈ విషయం వైసిపి బ్యాచ్ కు తెలిసి వెంటనే వాట్సాప్ మెసేజ్ డిలీట్ చేయించినప్పటికీ.., తమిళ భాషపై ప్రావీణ్యం ఉన్న ఓ తెలుగు పండితుడి కంట అప్పటికే పడిపోయింది. దీంతో వైకాపా బాధిత తెలుగు బ్రాహ్మణ వర్గం మరోసారి బెంబేలెత్తిపోయి టీటీడీ ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్ళేందుకు సమాయత్తమవుతున్నారు.

# ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం..





(మొదటిపేజీ తరువాయి)

ఈ దేశంలో సుమారు తొమ్మిదేళ్లు ఉన్నాను. కానీ, ఎప్పుడూ జరగని సంఘటన ఈ రోజు జరిగింది. నేను ఎయిర్ పోర్ట్ నుంచి బయటకు వస్తుండగా ఆరుగురు పోలీసులు వచ్చారు. వారు నన్ను ఇక్కడ ఆగండి అని చెప్పారు. బయట చాలా రద్దీగా ఉంది, మీరు బయటకు వెళ్లేందుకు పర్మిషన్ లేదు అని చెప్పారు. డల్లాస్ లో అడుగుపెట్టిన దగ్గర నుంచి ఈ రోజు ఈ కార్యక్రమం వరకు నాకు ఇంత పెద్ద ఘనస్వాగతం పలికిన మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు .

**ప్రతిపక్షంలో అండగా నిలిచిన ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం**

అమెరికాలో ఉన్నానా, ఆంధ్రప్రదేశ్ లో ఉన్నానా అనే అనుమానం వచ్చింది. మీ ఉత్సాహం, జోష్ చూస్తుంటే.. నా యువగళం పాదయాత్ర రోజులు గుర్తుకువస్తున్నాయి. ఆనాటి పాలకులు నన్ను అడుగడుగునా అడ్డుకున్నారు. నడవనివ్వలేదు, మైక్ లాక్కున్నారు, స్టూల్ లాక్కున్నారు. అయినా మన వాళ్లు తొడగొట్టి, తగ్గేదేలేదు అని ఆనాడు ఎలాగైతే చెప్పారో, అదే విధంగా ఈ రోజు నాకు అంత ఘనస్వాగతం పలికారు. మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుని కాపాడే బాధ్యత మీ లోకేశ్ తీసుకుంటాడు. చంద్రబాబు గారిని 53 రోజులు పాటు అక్రమంగా బంధించినప్పుడు అమెరికాలోని ప్రవాసాంధ్రులు పెద్దఎత్తున బయటకు వచ్చి మాకు అండగా నిలిచారు. డల్లాస్ లో ఏకంగా మూడు కార్యక్రమాలు నిర్వహించారు. మా కుటుంబానికి మీరు కొండంత బలం ఇచ్చారు. అమెరికాలో, హైదరాబాద్ లోని స్టేడియంలో నిర్వహించిన గ్రాటిట్యూడ్ కార్యక్రమానికి సుమారు 45వేల మంది వచ్చి మాకు అండగా నిలబడ్డారు. ధైర్యం ఇచ్చారు. ఈ వేదికపై నిల్చొని మాట్లాడుతున్నానంటే మీరు అండగా నిలవడం వల్లే.

**ఈ మీటింగ్ చూసిన తర్వాత టీమ్ 11కి నిద్ర పట్టదు**

ఈ మీటింగ్ చూసిన తర్వాత టీమ్ 11కి నిద్ర పట్టదు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్. సంక్షేమాన్ని భారతదేశానికి పరిచయం చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. గతంలో మనల్ని మదరాసీలు అనేవారు. మదరాసీలు కాదు.. తెలుగువాళ్లం ఉన్నామని దేశానికి చాటిచెప్పిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ సీబీఎన్. అభివృద్ధి చేసి ఎన్నికల్లో గెలవవచ్చని నిరూపించిన వ్యక్తి చంద్రబాబు. ఐటీ చదువుకుంటే ఉద్యోగాలు వస్తాయని చంద్రబాబు చెబితే.. కంప్యూటర్లు అన్నం పెడతాయా అని ఆనాటి ప్రతిపక్ష నేతలు ఎగతాళి చేశారు. ఇప్పుడు మిమ్మల్నందరినీ అడుగుతున్నా.. కంప్యూటర్ అన్నం పెడుతోందా అని. హైదరాబాద్ కు పెద్దఎత్తున ఐటీ కంపెనీలు తీసుకువస్తే విమర్శించారు. మీరొక్కసారి హైటెక్ సిటీకి వెళితే.. గుర్తుపట్టలేని పరిస్థితి.

**చంద్రబాబు దార్శనిక నాయకుడు**

చంద్రబాబు ఐటీని పరిచయం చేసిన తర్వాత ఈ రోజు బెంగళూరుకు హైదరాబాద్ పోటీ ఇస్తోంది. చంద్రబాబు వయసు 75 ఏళ్లు. 20 ఏళ్ల కుర్రాడిలా పరిగెడుతున్నారు. ఆయన స్పీడ్ ను ఇంకా అందుకోలేకపోతున్నా. ఏదో ఒకరోజు ఆయన స్పీడ్ కు దరిదాపుల్లోకి వస్తానని భావిస్తున్నా. గతంలో ఐటీ, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీ. ఆయన ముందుచూపు ఉన్న నాయకుడు. తెలుగుజాతికే అది ఒక అదృష్టం. ఏ దేశానికి వెళ్లినా, ఏ కంపెనీకి వెళ్లినా సాదర స్వాగతం పలుకుతున్నారంటే కారణం.. మన నాయకుడు చంద్రబాబు. దేశంలో ఏ పార్టీ ప్రకటించని విధంగా కార్యకర్తే మా అధినేత అని ప్రకటించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. నాయకులు శాశ్వతం కాదు.. కార్యకర్తలే టీడీపీకి బలం. అధికారంతో సంబంధం లేదు. అన్నగారిని చూసినా, ఆ పసుపు జెండా చూసినా మనకు ఎక్కడలేని ఎమోషన్.

**వై నాట్ 175 అంటే.. ప్రజలే వై నాట్ 11 అని అన్నారు**

కార్యకర్తల త్యాగాలను మనం ఒక్కసారి గుర్తుచేసుకోవాలి. మెడపై కత్తిపెట్టినా జై చంద్రబాబు, జై తెలుగుదేశం అని నినదించి ప్రాణాలు కోల్పోయిన తోట చంద్రయ్య నాకు స్ఫూర్తి. రక్తం కారుతున్నా చివరి ఓటు వేసే వరకు బూత్ లో అండగా నిలబడిన మంజుల రెడ్డికే మీ లోకేశ్ అండ. స్థానిక సంస్థల ఎన్నికల్లో పుంగనూరులో మీసాలు మెలేసి, తొడగొట్టిన అంజిరెడ్డి తాత నాకు స్ఫూర్తి. జై తెలుగుదేశం అని అన్నందుకు విజయవాడలో గాంధీ గారు కంటిచూపు పోగొట్టుకున్నారు. 2019 నుంచి 2024 వరకు ఎంతటి విధ్వంస పాలన జరిగిందో మీకు తెలుసు. ఇంటి నుంచి బయటకు అడుగు పెట్టలేని పరిస్థితి. టీడీపీ నాయకులను ఇబ్బందులకు గురిచేశారు. వై నాట్ 175 అన్నారు.. ప్రజలే వై నాట్ 11 అని అన్నారు. చంద్రబాబు, పవనన్న ఫొటోలు పెట్టి బాక్సింగ్ చేశారు. ప్రజలే వారితో ఫుట్ బాల్ ఆడుకున్నారు. ఏకంగా సిద్ధం.. సిద్ధం.. అని బయలుదేరారు. ప్రజలు ఏకంగా ఆ పార్టీని భూస్థాపితం చేశారు.

**ప్రవాసాంధ్రుల మద్దతుతో కూటమి సూపర్ హిట్ అయ్యింది.. వైసీపీ 11 ఆలౌట్ అయింది**

అందరూ మిమ్మల్ని ఎన్ఆర్ఐలు అని అంటారు. కానీ, మీరు ఎంఆర్ఐలు. మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. మీరు అమెరికాకు వచ్చి దశాబ్దాలు గడిచినా మీ మనసు ఎప్పుడూ ఆంధ్ర రాష్ట్రం వైపు, మీ ఊరివైపు ఉంటుంది. ఊరి ప్రజలకు అండగా నిలవాలని ఎప్పుడూ ఆలోచిస్తారు. చంద్రబాబును అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు పెద్దఎత్తున బయటకు వచ్చి మాకు అండగా నిలిచారు. సొంత రాష్ట్రంపై ప్రేమ ఉంది కాబట్టే.. ఎన్నికలకు ఆరు నెలలు, ఏడాది ముందు వచ్చి మీరు ఏ పదవీ, డబ్బు ఆశించకుండా మాకు అండగా నిలిచారు. అందుకే ఎప్పుడూ లేనివిధంగా 94శాతం సీట్లు కూటమి కైవసం చేసుకుంది. 175 సీట్లకు గాను 164 సీట్లు గెలిచి రికార్డ్ లు బద్దలు కొట్టాం. రాబోయే రోజుల్లో రికార్డ్ లు కూడా తిరిగి రాస్తాం. 8 ఉమ్మడి జిల్లాల్లో కూటమి క్లీన్ స్వీప్ చేసింది. ఎవరూ ఊహించని విధంగా మీరు మమ్మల్ని గెలిపించారు. అందుకే కూటమి సూపర్ హిట్ అయ్యింది.. వైసీపీ 11 ఆలౌట్ అయింది.

**స్పీడ్ కు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్ గా మారింది**

దేశంలో అనేక రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్ లు ఉన్నాయి. ఒక్క ఏపీలోనే డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. కేంద్రంలో ప్రధాని మోదీ నాయకత్వం, ఏపీలో చంద్రబాబు నాయకత్వం, మరో వైపు నాకు అన్న సమానమైన పవనన్న నాయకత్వంతో మనం ముందుకు వెళ్తున్నాం. ఈ రోజు స్పీడ్ కు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్ గా మారింది. 2019 నుంచి 2024 వరకు మేం ఏపీ నుంచి వచ్చాం అని చెప్పుకునేందుకు సిగ్గుపడే వాళ్లం. ఈ రోజు అన్ని రంగాల్లో ఏపీ స్పీడ్ గా ముందుకు వెళ్తోంది. ఒకే రాష్ట్రం–ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. అనంతపురం జిల్లాను ఆటోమోటివ్ హబ్ గా చేశాం, కర్నూలులో పెద్దఎత్తున రెన్యూవబుల్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నాం, అనేక సిమెంట్ ఫ్యాక్టరీలు తీసుకువస్తున్నాం. చిత్తూరు, కడపకు ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్, నెల్లూరు జిల్లాకు డైవర్సిఫైడ్ మాన్యుఫ్యాక్చరింగ్, సోలార్ సెల్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు తీసుకువచ్చాం. ప్రకాశంను సీబీజీ హబ్ గా తయారుచేస్తున్నాం. కృష్ణా, గుంటూరులో రాజధానితో పాటు క్వాంటమ్ కంప్యూటర్ తీసుకువస్తున్నాం. ఉభయ గోదావరి జిల్లాల్లో ఆక్వాను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం. రిఫైనరీలు, అనేక మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు తీసుకువస్తున్నాం. ఉత్తరాంధ్రకు వచ్చేసరికి ఐటీ, ఫార్మా, మెడికల్ డివైసెస్ మాన్యుఫ్యాక్చరింగ్ తో పాటు ఆర్సెల్లర్ మిత్తల్ స్టీల్ ప్లాంట్ ను కూటమి ప్రభుత్వం తీసుకువస్తోంది.

**20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. యువగళం పాదయాత్ర చేస్తున్నప్పుడు గంగాధర నెల్లూరులో రోడ్డు పక్కన బజ్జీలు విక్రయించే మోహన అనే మహిళను కలిశాను. ప్రభుత్వం నుంచి ఏం ఆశిస్తున్నారని అడిగినప్పుడు.. తన ఇద్దరు పిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తే చాలని ఆమె చెప్పారు. కూటమి ప్రభుత్వం ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని ఆ రోజే నిర్ణయించుకున్నా. మేం తిరగని దేశాలు లేవు. గత 17 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు, తద్వారా 16 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందాలు కుదుర్చుకున్నాం. అవన్నీ వచ్చే మూడు నెలల్లో గ్రౌండ్ చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది.

**జాబ్ క్రియేటర్స్ గా తయారు కావాలి**

ఇక్కడ ఉన్న అందరూ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నారు. చదువుకుని మంచి ఉద్యోగాల కోసం ఇంత దూరం వచ్చాం. ఒక్కో కుటుంబానికి దేవుడు ఒక్కో పరీక్ష పెడతాడు. 2019లో నేను మంగళగిరిలో పోటీచేసి ఓడిపోయాను. కానీ అధైర్యపడలేదు. కసితో పనిచేసి 91వేల మెజార్టీతో విజయం సాధించాను. చిన్న ఎదురుదెబ్బ తగిలిందని బాధపడటం, ఆత్మహత్యలకు పాల్పడటం సరైన మార్గం కాదు. మన తల్లిదండ్రులు ఎంతో కష్టపడ్డారు. అద్భుతంగా పెంచారు. వారి గురించి కూడా ఆలోచించాలి. అందుకే అండగా నిలబడతాం. కేవలం జాబ్ సీకర్స్ గా మాత్రమే కాకుండా జాబ్ క్రియేటర్స్ గా మనం తయారుకావాల్సిన అవసరం ఉంది.

**చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టేది లేదు**

రెడ్ బుక్ తన పని తాను చేసుకుపోతుంది. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టేది లేదు. మేం ఎలాంటి కక్షసాధింపులకు పాల్పడటం లేదు. నా తల్లిని అవమానించిన వారిని వదిలిపెట్టను. మీ తల్లిని అవమానించినా వదిలిపెట్టను. నా తల్లి బాధ, ఆవేదనను చూసిన వాడిని. మా అమ్మ ఏనాడూ రాజకీయాల్లోకి రాలేదు. వారి నాన్న గారు ముఖ్యమంత్రి, భర్త ముఖ్యమంత్రి. కానీ ఒక్క పోస్టింగ్ కానీ, కాంట్రాక్ట్ లో కానీ ఏనాడూ ఇన్ వాల్వ్ కాలేదు. అలాంటి తల్లిని శాసనసభ సాక్షిగా అవమానిస్తే వదిలిపెట్టే ప్రసక్తే ఉండదు. మీకు ఎలాంటి డౌట్ వద్దు. వారు అవమానించారని మనం అవమానించకూడదు. స్త్రీలను గౌరవించాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ ప్రవాసాంధ్ర వ్యవహారాల సలహాదారు, ఏపీ ఎన్ఆర్టీ సొసైటీ అధ్యక్షులు వేమూరు రవికుమార్, ఎన్ఆర్ఐ టీడీపీ యూఎస్ఏ కోఆర్డినేటర్ కోమటి జయరాం, టెక్సాస్ లోని గార్లాండ్ నగర మేయర్ డైలాన్ హెడ్రిక్, డల్లాస్ టీడీపీ నాయకులతో పాటు పెద్దఎత్తున ప్రవాసాంధ్రులు పాల్గొన్నారు.






# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**- కన్వీనర్ రామముని రెడ్డి**
**- లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ**



**వేంపల్లె - సూర్య వాస్తవం, డిసెంబర్ 7 :** ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందరరేగా మండల కన్వీనర్ సింగారెడ్డి రామ మునిరెడ్డి మాట్లాడుతూ...ఒకవైపు అభివ ృద్ధి మరోవైపు ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సిఎం సహాయ నిధి పేదలకు వరం లాంటిదని, వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ప్రామాణికంగా సిఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ఎస్ ఎం డి షబ్బీర్,పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, ఉపాధ్యక్షుడు వీరభద్ర నాయకులు మహమ్మద్, డక్కారమేష్, జబిబుల్లా, బాలక ృషా?రెడ్డి, ఫయాజ్, యాసిన్, మాబుషరీఫ్, భాస్కర్, అంజీ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డయ్య కుటుంబాన్ని కలిసి పరామర్శించిన బిటెక్ రవి

**- చక్రాయపేటలో బాధితులకు భరోసా ఇచ్చిన బిటెక్ రవి**





**చక్రాయపేట- సూర్య వాస్తవం, డిసెంబర్ 7:** కష్టకాలంలో కార్యకర్తలకు, నాయకులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ బిటెక్ రవి అన్నారు. వాటిలో భాగంగా ఆదివారం చక్రాయపేట మండలంలో బీటెక్ రవి హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబాషా టిడిపి నాయకులు పర్యటించారు. మండలంలో టీడీపీ కార్యకర్త, ఫీల్డ్ అసిస్టెంట్ అయిన రెడ్డయ్య ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న బిటెక్ రవి, మ ృతుని కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. రెడ్డయ్య మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, వారి కుటు ంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం, కొండారు పల్లె గ్రామానికి వెళ్ళిన బిటెక్ రవి, అక్కడ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన టీడీపీ నాయకుడు పట్టేమ్ అశోక్‌ను పరామర్శించారు. అశోక్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి, త్వరగా కోలుకుని తిరిగి ప్రజాసేవలో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా సుంకర రవి కుమార్



**పులివెందుల- సూర్య వాస్తవం, డిసెంబర్ 7:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా సుంకర రవి కుమార్ నియామకం అయినట్లు పార్టీ శ్రేణులు తెలిపారు. ఈ సందరరేగా రవి మాట్లాడుతూ... ఈ అవకాశం కల్పించిన వైసీపీ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డికి పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డికి దుష్యంత్ రెడ్డికి దేవి రెడ్డి శివ శంకర్ రెడ్డికి ముందుగా హృదయపూర్వక క ృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వైఎస్ అవినాష్ రెడ్డిని కలిసి దుశ్శాలువతో సత్కరించి క ృతజ్ఞతలు తెలియజేస్తూ, వైసీపీ తనకు అప్పగించిన బాధ్యతలను ప్రతి ఒక్కరూ సమిష్టిగా కలుపుకొని పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారికి విశేష పూజలు



**సింహాద్రిపురం -సూర్య వాస్తవం, డిసెంబర్ 7:** సింహాద్రిపురం అంకాలమ్మ గూడూరులో కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయాస్తమాన అమ్మవారికి పంచామ ృతాభిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందరరేగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్న టువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఎస్ఐగా విష్ణు నారాయణ



**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 7:** పులివెందుల అర్బన్ స్టేషన్ నుండి పులివెందుల ట్రాఫిక్ స్టేషన్‌కు బదిలీ అయ్యి ఆదివారం ఉదయం ట్రాఫిక్ స్టేషన్ యస్.ఐ విషు? నారాయణ బాధ్యతలు చేపట్టారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ట్రాఫిక్ సమస్యల పరిష్కరించేందుకు క ృషి చేస్తానన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని వాహనాలకు సంబంధించిన రికార్డులను వాహనదారుల వద్ద ఉంచుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం,జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు, అనంతరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్సై విషు? నారాయణకు స్వాగతం పలుకుతూ అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై ముఖ్యమంత్రికి వినతి

**- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి**



**వేముల - సూర్య వాస్తవం, డిసెంబర్ 7:** టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం సీఎం చంద్రబాబు నాయుడిని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథిరెడ్డి కలిశారు. వాటిలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్థసారథిని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం పులివెందుల నియోజకవర్గ సంబంధించిన సమస్యలను ఆయన ద ృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా వేముల మండలంలోని ఎస్సీ కాలనీ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ విషయంపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించి ఎస్సీ కాలనీ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంకాలమ్మ ప్రత్యేక పూజలు

**- ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చినాంకాలమ్మ తల్లి**



**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 7 :** పులివెందల పట్టణం పార్నపల్లి రోడ్డు సమీపంలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయాస్తమాన అమ్మవారికి పంచామ ృతాభిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందరరేగా ఆలయ కమిటీ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో భాగవత పఠనం

**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 7 :** పులివెందులలోని అలవలపాడు రింగ్ రోడ్డు సమీపంలో కొలువై ఉన్న శ్రీకృష్ణుడి ఆలయంలో ఆదివారం భాగవత సప్తాహ పఠనం భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా శ్రీక ృషు?నికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భాగవత పండితులు భాగవత పఠనం, భగవద్గీత చదవడం తదితరాలపై అవగాహన కల్పించారు. అనంతరం వారు భగవద్గీత శ్లోకాలు, భగవద్గీత సారాంశం గురించి వివరించారు. అలాగే భాగవత పఠన శ్రవణ యజ్ఞం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు భాగవతా పండితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగవత భక్త సమాజ మండలి సభ్యులు, భక్తులు ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



## శబరిమల యాత్ర సుఖమయం కావాలి





**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 7:** పులివెందుల పట్టణ పరిధిలోని శ్రీ సాయిబాబా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య ఆయన కుమా రుడు శేష సాయి నిఖిల్ లు అయ్యప్ప మాల ధారణ ధరించి మండల కాలం దీక్ష అనంతరం శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం తో సుఖశాంతులు కలగాలని శబరిమల యాత్ర గురు స్వామి వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టుకొని శబరిమల యాత్రకు బయలుదేరడం జరిగిందన్నారు. ఈ సందరరేగా చైర్మన్ శ్రీరామ్ సుబ్బయ్య మాట్లాడుతూ అయ్యప్ప మాలధారణ అనేది 41 రోజుల పాటు భక్తులు ఆత్మశుద్ధి, క్రమశిక్షణతో చేసే ఒక పవిత్రమైన ఆధ్యాత్మిక యాత్ర, ఇది శారీరక, మానసిక నియమాలతో, తులసి లేదా రుద్రాక్ష మాల ధరించి, 'స్వామియే శరణం అయ్యప్ప' అని జపిస్తూ, సంపూర? భక్తితో, సత్కర్మలతో సాగే వ్రతం, దీని ముఖ్య ఉద్దేశం భగవంతుని అనుగ్రహం పొంది, మోక్ష మార్గాన్ని సుగమం చేసుకోవడమే అని తెలియజేస్తూ, శబరిమల అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రతి ఇంటిలో సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలు కలగాలని వేడుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ సుబ్బయ్య సతీమణి లక్ష్మీ అనురాధ సాయి శరణ్య, శేష సాయి జ్ఞానేశ్వర్ కుటుంబ సభ్యులు కుమార్ శ్వేత, స్నేహితులు రమేష్ సోముడు, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## 'పల్లెనిద్ర'లో రూరల్ సీఐ





**లింగాల- సూర్య వాస్తవం, డిసెంబర్ 7:** జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు పోలీసు అధికారుల 'పల్లె నిద్ర' ... పులివెందుల రూరల్, లింగాల పి.ఎస్ పరిధిలోని రామట్లపల్లి గ్రామంలో 'పల్లె నిద్ర' కార్యక్రమంలో సి.ఐ ఎన్. వెంకట రమణ, సిబ్బంది పాల్గొన్నారు. వాటిలో భాగంగా శనివారం రాత్రి లింగాల పోలీస్ స్టేషన్ పరిధిలోని రామట్లపల్లి గ్రామంలో పులివెందుల రూరల్ ఎన్.వెంకట రమణ ఆధ్వర్యంలో శనివారం రాత్రి 'పల్లె నిద్ర' కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్రామస్తులతో సమావేశం నిర్వహిస్తూ వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో చాలామంది వ్యక్తులు సైబరు మోసాలకు గురవు తున్నారని, నేరాలు జరుగుతున్న తీరును ప్రజలకు వివరించి, అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి

**- గ్రామ అనుబంధ విభాగ కమిటీల సమావేశం**





**లింగాల- సూర్య వాస్తవం, డిసెంబర్ 7 :** వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, వైయస్ అవినాష్‌రెడ్డి ఆదేశాల మేరకు వై.యస్.ఆర్.సి.పి గ్రామ అనుబంధ విభాగాల కమిటీ పర్యవేక్షణ ఆదివారం లింగాల మండలం కర్ణపాపయపల్లి గ్రామములో వైసిపి లింగాల మండల గ్రామ నాయకులు, సార్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణారెడ్డి, బాబు రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, నాగేంద్రారెడ్డి తదితర నాయకుల కార్యకర్తల సమక్షంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వైసిపి గ్రామ అనుబంధాల కమిటీ సమావేశాలు పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడం, రాబోయే ఎన్నికలకు సన్నద్ధమవడం, వివిధ కార్యక్రమాలపై చర్చించడం వంటి అంశాలపై జరుగుతున్నాయని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో కమిటీలను కూడా వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఆరోగ్యపరమైన మాంసమేఅమ్మాలి

### - ఆమ్ఆద్మీపార్టీ, ఈఓ నాగభూషణ్ రెడ్డి



**వేంపల్లి- సూర్య వాస్తవం, డిసెంబర్ 7:** వేంపల్లిపట్టణంలో గతమూడు ఆదివారాలుగా కల్తీమాంసం అమ్మ కుండా మటన్ షాప్ యాజమాన్యాలపై ఉక్కుపాదం మోపుతున్న ఆమ్ఆద్మీపార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహ మతుల్లా వేంపల్లి గ్రామపంచాయతీ ఈవో నాగభూషణ్ రెడ్డి తమసిబ్బందితో తెల్లవారుజామున మూడుగంటల నుండే అనారోగ్యం బారిన పడిన మేకలు గొర్రెలను కోయకుండా మటన్ షాపులపైన పర్యవేక్షణపెట్టడం వంటిచర్యలు మంచి ఫలితాన్ని ఇస్తున్నాయి ఇందుకు కారణంగా ప్రజలకు నాణ్యమైన ఆరోగ్యపరమైన మాంసం కొనుగోలు జరుగుతున్నాయని ఆరోగ్యంగా ఉన్న మేక మాంసం 600.వందల రూపాయలు. ఆరోగ్యంతో ఉన్న పొట్టేళ్లు మేకపోతు మాంసం 800.వందల రూపాయలుగా అమ్మకాలు జరుతున్నాయనీ అలాకాకుండా మాంసం దుకాణదారులు కల్తీ చేసి విక్రయ్యాలు జరిపేతే సెక్షన్37ప్రకారం కేసు నమోదు చేసి జైలుకిపంపుతామని ఇది ఒకరోజు చర్య కాదని నిరంతరచర్యలుగా కొన్నాసాగోతుందని అన్నారు ప్రజలుకూడా తాము కొనేప్రతి వస్తులను ఆడికి తెలుసుకొన్ని కొన్నుగోలు చేయాలని ప్రజలకు ఈ ఓ నాగభూషణ్ రెడ్డి ఆమ్ ఆద్మీ పార్టీ రహమతుల్లా సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ శానిటైజేషన్ ఆఫీస్ అలాని, మేస్త్రి మల్లి, ఆప్ మండల సభ్యులు ఎస్ ఎండి గౌస్,పీరు బాషా , తదితరులు పాలొగొన్నారు

## ఎస్ఐగా జగదీశ్వర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**లింగాల - సూర్య వాస్తవం, డిసెంబర్ 7:** శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ ధోరణి ఉండబోదని లింగాల ఎస్సై జగదీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇటీవల జరిగినటువంటి సాధారణ బదిలీల్లో భాగంగా లింగాల ఎస్సైగా ఆయన స్థానభ్రంశం పొందారు. ఆదివారం నూతన ఎస్ఐగా పదవి బాధ్యతల స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ప్రజలందరి సహాయ సహకారాలతో శాంతి భద్రతల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందరరేగా పలువురు ఎస్సై జగదీశ్వర్ రెడ్డి కి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైఎస్ జార్జిరెడ్డి వర్ధంతి వేడుకలు

### - వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న వైయస్ విజయమ్మ



**పులివెందుల- సూర్య వాస్తవం, డిసెంబర్ 7 :** దివంగత మహానేత వైఎస్సార్ సోదరుడు దివంగత వైఎస్ జార్జిరెడ్డి 26వ వర్ధంతి వేడుకలు ఆదివారం పులివెందులలో ఘనంగా నిర్వహించారు.ఈ సందరరేగా పట్టణంలోని డిగ్రీ కళాశాల రోడ్డులో ఉన్న వైఎస్సార్ సమాధుల తోటలో వైఎస్ జార్జిరెడ్డి ఘాట్ వద్ద మాజీ ఎమ్మెల్యే వైఎస్ విజయమ్మ, జార్జిరెడ్డి సతీమణి, వైఎస్ సుధీకర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి తో పాటు ఇతర కుటుంబ సభ్యులు ఆయన సమాధికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ఫాదర్లచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## ప్రధానమంత్రి పసల్ భీమా గడువు పెంచండి



**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 7:** ఈ రబీ సీజన్‌కు చేసిన పంటలకు ప్రధానమంత్రి పసల్ భీమా గడువు పెంచాలని వైఎస్ఆర్సిపి కడప జిల్లా రైతు విభాగం ప్రధాన కార్యదర్శి ముత్తుకూరు మస్తాన్ రెడ్డి కోరారు. జిల్లాలో అత్యధికంగా రబీలో బుడ్డశనిగ. మినుము నువ్వులు. జొన్న. వేరుశనగ. పంటలు సాగు చేశారు ప్రధానమంత్రి పసలు భీమా డిసెంబర్ 15వ తేదీ లోపు రైతులు ప్రీమియం చెల్లించాలని జిల్లా వ్యవసాయ అధికారులు తెలిపారు. కానీ రైతులు ఆర్బీకే లకు వెళ్తే అక్కడ అధికారులు మాకు షోయింగ్ సర్టిఫికేట్ ఇచ్చేదానికి పై అధికారులు మాకు ఇంకా చెప్పడం లేదు తెలిపారు. ఇంకా వారం రోజులు గడువు మాత్రమే ఉంది జిల్లాలో లక్షల్లో రైతులు అన్ని పంటలు వేశారు వారం రోజుల్లో ఎలా సాధ్యమవుతుందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అందువలన దయచేసి జిల్లాలో ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడి జనవరి 10 వరకు గడువు పెంచాలని. అలాగే గత సంవత్సరం రబీ సీజన్ పంట బీమా విడుదల చేయాలన్ని వైఎస్ఆర్సిపి రైతు విభాగం రైతుల తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో అఖండ మెజారిటీ సాధిద్దాం

### - హనకనహాల్ సమావేశంలో ఎమ్మెల్యే కాలవ



**కనేకల్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 7 :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు పోటీచేసిన అన్ని స్థానాల్లో అఖండ మెజారిటీ సాధించేందుకు కలిసికట్టుగా పనిచేద్దామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పార్టీ కార్యకర్తలకు సూచించారు. కనేకల్లు మండలం హనక నహాల్ గ్రామంలో ఏర్పాటుచేసిన సిసి రోడ్ ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందరరేగా కాలవ మాట్లాడుతూ... ఐదేళ్ల జగన్ ప్రభుత్వం విధ్వంసకర పాలనతో రాష్ట్రాన్ని దివాలా తీయించిందన్నారు. జగన్ అనే రాక్షసుడు అన్ని వ్యవస్థలను కుప్పకూలిచి పది లక్షల కోట్ల అప్పు మిగిల్చారని ధ్వజమెత్తారు. ఈ కష్టతర పరిస్థితుల్లో చంద్రబాబు నాయుడు మాత్రమే రాష్ట్రాన్ని అభివ ృద్ధి దిశగా నడిపించగలరన్న విశ్వాసంతో 2024 ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి ప్రజలు అధికారాన్ని అప్పగించారన్నారు. రాష్ట్రాన్ని ఉజ్వల భవిష్యత్ దిశగా నడిపించేందుకు అప్పటి నుండే చంద్రబాబు కంకణ బుద్ధులయ్యారన్నారు. కష్టాలు ఎప్పుడు వచ్చినా... ప్రజలకు ఆయన గుర్తుకు రావడం, అదే నమ్మకంతో ఆయన కూడా విరామం ఎరుగక కష్టపడి పనిచేయటం రాష్ట్ర ప్రజలు చేసుకున్న గొప్ప అద ృష్టమన్నారు. రాష్ట్రంలో అసలు, సిసలైన అభివ ృద్ధి చంద్రబాబు ద్వారానే సాధ్యమవుతుందని మరోసారి నిరూపితం అవుతోందన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే... ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చడం ఓ చరిత్రన్నారు. సామాజిక పెన్షన్ల పెంచడంతో పాటు ప్రతినెల 1వ తేదీనే లబ్ధిదారుల ఇంటికి వెళ్ళి ఇవ్వడం జరుగుతోందని గుర్తు చేశారు. అలాగే తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, స్త్రీ శక్తి, అన్నదాత సుఖీభవ తదితర సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. మరో వైపు రాష్ట్ర అభివ ృద్ధిపై ఆయన ప్రత్యేక ద ృష్టి పెట్టారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడిదారులను ఆహ్వానించి రూ.13.50 లక్షల కోట్ల పెట్టుబడులతో వివిధ రకాల పరిశ్రమల ఏర్పాటుకు సన్నాహాలు చేపట్టారన్నారు. తద్వారా లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. రాష్ట్రం ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్నప్పటికీ అభివ ృద్ధికి ఎక్కడ లోటు రానివ్వడం లేదన్నారు. ఒక్క హనకనహాల్ గ్రామానికి వివిధ పనులకు ఈ 17 నెలల్లోనే సుమారు రూ.56.50 లక్షలు మంజూరు చేశామన్నారు. వీటితో పాటు సొల్లాపురం, బెలుగుప్ప రహదారుల మరమ్మతు, కల్వర్టుల నిర్మాణం చేపడతామన్నారు. రాష్ట్రాన్ని ఉజ్వలంగా తీర్చిదిద్దడానికి ఆయన ప్రయత్నిస్తున్నారన్నారు. ప్రధాన మోదీ ఆశీస్సులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం, మంత్రి నారా లోకేష్ మేధస్సులతో రాష్ట్రంలో అభివ ృద్ధి వేగవంతం అవుతోందన్నారు. వైకాపా పాలనలో తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలకు ఎన్ని ఇబ్బందులు పెట్టిన పార్టీ క్యాడర్ చెక్కుచెదరలేదన్నారు. ద ృఢ సంకల్పంతో వైకాపా వారిని దీటుగా ఎదిరించి పార్టీ కోసం పని చేసిన బలమైన కార్యకర్తలు ఈ గ్రామంలో ఉన్నారన్నారు. అదే విశ్వాసం, అంతే ద ృఢ సంకల్పంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా పోరాడాల్సి వస్తోందన్నారు. ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థులు అఖండ విజయం సాధించే దిశగా కలసికట్టుగా పని చేయాల్సి ఉందన్నారు. ఏప్రిల్ నుండి దశల వారీగా జరగబోయే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికలపై ద ృష్టి పెట్టాలని పార్టీ కార్యకర్తలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రతి ఒక్కరూ సమన్వయంగా పనిచేయాలి

### - బూత్ కన్వీనర్లతో

### కడప జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షుడు సమావేశం



**పులివెందుల - సూర్య వాస్తవం, డిసెంబర్ 7 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉత్తర్వుల మేరకు కడప జిల్లా పార్లమెంట్ ఉపాధ్యాక్షులు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ తూగుట్ల. రాఘువ రెడ్డి బద్వేలు నియోజకవర్గంలోని కలసపాడు మండలంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఐదు బూత్‌లకు 9, 11, 13, 14, 15 సంబంధించిన కన్వీనర్‌లను కలిశారు. ఈ సందర్భంగా రాఘువరెడ్డి అక్కడ ఉన్న పరిస్థితులను వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల నేపథ్యంలో టిడిపి కలసపాడు మండలం అధ్యక్షుడు వెంకటరామి రెడ్డి , మండలం నాయకులను, బూతు కార్యకర్తలను కలిసి బూత్‌లకు సంబంధించిన సమస్యలను వారిని అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తెచ్చే అవి పార్టీ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ప్రతి ఒక్కరూ సమన్వయంగా పనిచేయాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలు గెలుపే ధ్యేయంగా పనిచేయాలన్నారు. కష్టపడి పని చేసే వారిని పార్టీ గుర్తిస్తుందన్నారు.

## సోషల్ మీడియా జాయింట్ సెక్రటరీగా

### - కొంగనపల్లి విజయ్ కుమార్ నియామకం



**పులివెందుల- సూర్య వాస్తవం, డిసెంబర్ 7:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జాయింట్ సెక్ర టరీగా కొంగనపల్లి విజయకుమార్ ఆదివారం నియామ కమయ్యారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి, వైఎస్ మనోహర్ రెడ్డికి, దుష్యంత్ రెడ్డికి, దేవి రెడ్డి శివశంకర్ రెడ్డికినా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా అన్నారు. నాపై నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టినందుకు పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటసుబ్బయ్య, చెన్నూరు కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## డల్లాస్‌లో లోకేష్‌కి ఘన స్వాగతం పలికిన భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి



**పులివెందుల- సూర్య వాస్తవం, డిసెంబర్ 7:** అమెరికా డల్లాస్‌లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశానికి ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి లోకేష్‌కి ఘనంగా స్వాగతం పలికారు. ఏపీ విద్యా ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా చేపట్టిన అమెరికా పర్యటనలో భాగంగా శనివారం ఉదయం డల్లాస్ చేరుకోగా ఎన్నారై టిడిపి శ్రేణులు కూటమి అభిమానులు ఘనస్వాగతం పలికారు. వీటిలో భాగంగానే టిడిపి ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తనయుడు భూమిరెడ్డి సాయి శ్రీనివాస్ రెడ్డి తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. గత ఎన్నికల్లో కూటమి విజయానికి కృషి చేసినందుకుగాను ప్రవాసాంధ్రులకు ఈ కార్యక్రమంలో నారా లోకేష్ ధన్యవాదాలు తెలియజేశారు.

## అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు...!

### - రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్





**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 7 :** ఘర్షణలు, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. ఆదివారం నాడు జిల్లా వ్యాప్తంగా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. పోలీసు స్టేషన్ పరిమితులలో పోలీసులు రౌడీషీటర్లను పిలిపించి, సమాజంలో శాంతిభద్రత కోసం సక్రమ ప్రవర్తన ఎంత ముఖ్యమో అవగాహన కల్పించారు. కౌన్సెలింగ్‌లో పాల్గొన్న అధికారులు రౌడీషీటర్లను హెచ్చరిస్తూ భవిష్యత్తులో ఎలాంటి అక్రమ, అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్యాంగ్ యాక్టివిటీలు, మద్యం-మత్తు పదార్థాల దుర్వినియోగం, దౌర్జన్యాలు వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసు అధికారులు స్పష్టం చేశారు. సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని సంపాదించుకునేలా సానుకూల దిశగా సాగాలని అధికారులు ప్రోత్సహిస్తూ సూచనలు చేశారు.

# హియరింగ్ హ్యాండీక్యాప్డ్ ఉద్యోగులు ఏకగ్రీవంగా ఎన్నిక





**పులివెందుల – సూర్య వాస్తవం, డిసెంబర్ 7:** ఏపీ హియరింగ్ హ్యాండీక్యాప్డ్ ఎంప్లాయిస్ యూనియన్ కడప జిల్లా ఎన్నికల్లో ముఖ్య అతిధిలుగా ఏపి ఎన్‌జిజిఓస్ జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి నిత్య పూజయ్య ఆధ్వర్యంలో ఎన్నికల అధికారిగా కడప జిల్లా ఉపాధ్యక్షులు సిద్దయ్య నామినేషన్ లు స్వీకరించి అందరిని ఏకగ్రీంగా ఎన్నుకోవడమైనది. ఈ కార్యక్రమములో ప్రెసిడెంట్ శివనాగ సంతోష్, సెక్రటరీ నరేంద్రారెడ్డి, కోశాధికారి మహేష్, సహా అధ్యక్షులు కొండయ్య రాజు, ఇతర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నకోవడమైనది. ఎన్‌జిజి ఓస్ కడప జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు మాట్లాడుతూ హియరింగ్ హ్యాండీక్యాప్డ్ ఉద్యోగులకు జిల్లా ఎన్ జి జి ఓస్ సంఘము ఎన్ని వేళల మీకు తోడుంటుంది అని శ్రీనివాసులు అన్నారు.

## వృద్ధాశ్రమానికి బియ్యం వితరణ

**- జనసేన నేత దాసరి రవిశంకర్**



**వేంపల్లె – సూర్య వాస్తవం, డిసెంబర్ 7 :** స్థానిక మధర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ అనాధ వృద్ధాశ్రమానికీ బియ్యం పంపిణీ చేసినట్లు జనసేన నేత డా.దాసరి రవిశంకర్ అన్నారు. ఆదివారం ఆశ్రమ నిర్వాహకుడు అలాన్స్ రెడ్డికీ 150 కేజీల బియ్యం బస్తాలు అందజేశారు. ఈ సందరరేగా డా.రవిశంకర్ మాట్లాడుతూ శబరిమల అయ్యప్పస్వామి దర్శనానికి వెళ్తున్న సందరరేగా అనాధవృధ్ధులకు బియ్యం పంపిణీ చేశామన్నారు. అలాగే సమాజంలోని నిరాశ్రయులు, అనాధల పట్ల ప్రేమ, ఆప్యాయత చూపడం అవసరమన్నారు. వీరి పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలని పిలుపునిచ్చారు. మానవ సేవే మాధవ సేవగా భావించినప్పుడే సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించినట్లు అవుతుందన్నారు.

## వాహనాలకు పత్రాలు లేకపోతే సీజ్ చేస్తాం

**- వేంపల్లి సిఐ నరసింహులు**



**వేంపల్లి – సూర్య వాస్తవం, డిసెంబర్ 7 :** వాహనాలకు సరైన పత్రాలు లేకపోతే అలాంటి వాహనాల సీజ్ చేస్తామని వేంపల్లి సీఐ నరసింహులు తెలిపారు ఆదివారం సాయంత్రం వేంపల్లి నాలుగు రోడ్ల కూడలిలో వాహనాలు తనకి తనిఖీ చేయడం జరిగింది. అలాగే సరైన రికార్డులు వాహనాలు లైసెన్సులు లేనివారికి జరిమానా విధించారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు సరైన రికార్డులు పెట్టుకొని నడపాలని తెలిపారు ప్రమాదాలు జరగకుండా ఉండాలని వాహనదారులు సహకరించాలని తెలిపారు మోటర్ బైక్ పై వెళ్లే ప్రతి ఒక్కరూ తలకు హెల్మెట్ ధరించిన వల్ల ప్రాణాపాయం నుండి బయటపడేందుకు వీలుంటుందని తెలిపారు అలాగే చిన్నపిల్లలకు మోటర్ బైక్ ఇవ్వరాదని స్పీడ్‌గా వెళ్లి ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు నిబంధనలకు వ్యతిరేకంగా వాహనాలు నడిపితే అలాంటి వారిపై కేసులు పెడతామని చేస్తామని హెచ్చరించారు.

## గంగమ్మ తల్లి జాతరకు హాజరైన యువనేత గుమ్మనూరు ఈశ్వర్



**పామిడి–సూర్య వాస్తవం, డిసెంబర్ 7:** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణం నందు పామిడి మత్స్యకారుల సేవా సంఘం వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు గంగమ్మ తల్లి జాతర మహోత్సవానికి హాజరై గంగమ్మ తల్లి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి, గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ అనంతరం మత్స్యకారులు గుమ్మనూరు ఈశ్వర్‌తో మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి గంగమ్మ తల్లి దేవాలయ కమిటీ భవనం నిర్మాణానికి నోచు కోవడం లేదని ఎలాగైనా సరే మీరే ఈ భవనాన్ని పూర్తి చేసి ఇవ్వాలని కోరగా స్పందించిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్ అందరి సహాయ సహకారాలతో కచ్చితంగా కమిటీ భవనాన్ని పూర్తిచేసి వచ్చే జాతరలోపు కానీ అంతకన్నా ముందే గాని అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ సందరరేగా మత్స్యకారులు, వార్డు ప్రజలు గుమ్మనూరు ఈశ్వర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పామిడి పట్టణ, మండల కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రతి వ్యక్తి పరిసరాల పరిశుభ్రత పాటించాలి



**పులివెందుల రూరల్ – సూర్య వాస్తవం, డిసెంబర్ 7:** పులివెందుల మండలం.స్థానిక నల్లపురెడ్డి పల్లె గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పరిశుభ్రత మరియు పచ్చదనము కార్యక్రమం పులివెందుల మహిళా డిగ్రీ కళాశాల వారి నేషనల్ సర్వీస్ స్కీమ్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యోగి వేమన యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ క్యాంపు కోఆర్డినేటర్ వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ డిగ్రీ కళాశాల విద్యార్థులతో గ్రామాలలో ప్రజలు మమేకమై కార్యక్రమం నిర్వహించడం గర్వంగా ఉందని అన్నారు.ఆహ్వానితులుగా విచ్చేసిన స్థానికులు రిటైర్డ్ డి ఈ నారాయణ రెడ్డి మాట్లాడుతూ... డిగ్రీ కాలేజీ విద్యార్థుల పరిశుభ్రత పచ్చ దనం కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉన్నదని ప్రతి వ్యక్తి పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు. డి ఆర్ డి ఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు భారత దేశ వ్యాప్తంగా జాతీయ సేవ పథకంలో విద్యార్థులు పాల్గొని గ్రామాలలో సేవ చేయడం ద్వారా ప్రజలలో చైతన్యం వస్తుందని,విద్యార్థి ఒక సామాజిక బాధ్యతగా సమాజ సేవ చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు.విద్యార్థి దశలో సమాజం పట్ల ఒక సామాజిక బాధ్యతతో జాతీయ సేవ పథకం లో భాగస్వామ్యం కావడం ద్వారా విద్యార్థులలో, పట్టుదల, ఐకమత్యము



కఠినమైన పనులను నేర్చుకునే స్వభావము విద్యార్థుల మధ్య సోదర భావము, పోటీ తత్వం,ఒక పనిని అంకితభావంతో ప్రణాళిక ప్రకారం పనిని పూర్తి చేయడము అలవడుతుందని తద్వారా వ్యక్తిత్వ వికాసం జరిగి మానసిక వికాసం, వ్యక్తి గత అభివృద్ధి చెందుతారని తెలిపారు. ఈ కార్యక్రమం లో మహిళా డిగ్రీ కాలేజీ విద్యార్థినిలు గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జనసేన పార్టీ బలోపేత దిశగా వ్యూహాత్మక సమీక్ష

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తలూరి నేతృత్వంలో విశ్లేషణ**

**- గూడూరు, కోట, వాకాడు నాయకులతో సమీక్షా - అల్లం బాబు**





**పెళ్లకూరు– సూర్య వాస్తవం, డిసెంబర్ 07:** రాష్ట్ర వ్యాప్తంగా జనసేన పార్టీని గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయికి మరింత బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుని మంగళగిరి జనసేన కేంద్ర కార్యాలయంలో శుక్రవారం కీలక సమాలోచన సమావేశంనికి గూడూరు, కోట, వాకాడు నాయకులతో సమీక్షా నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తలూరి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ విస్తరణ, బూత్ స్థాయి కమిటీల పటిష‘త, ప్రజల్లో పార్టీ ప్రభావం పెంపు వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరిగింది. డిప్యూటీ ముఖ్యమంత్రి, జనసేన నాయకుడు పవన్ కళ్యాణ్ సూచనల మేరకు పార్టీ నిర్మాణాన్ని మరింత బలపడే విధంగా చేపట్టాల్సిన చర్యలపై రామ్ తలూరి నేతలకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ప్రజా సమస్యలపై స్పందనను పెంచడం, పార్టీ సిద్ధాంతాలను ఇంటింటికి చేర్చడం, గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమన్వయం మెరుగుపరచడం అవసరమని ఈ సందరరేగా ఆయన వివరించారు.రామ్ తలూరి మాట్లాడుతూ, “డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రజా సంకల్పం రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఆశను నింపుతోంది. ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలోనే పార్టీ శక్తిని పెంచే విధంగా కృషి చేయాలి. ప్రజా సమస్యలపై తక్షణ స్పందన పార్టీకే బలం” అని అన్నారు.

ఈ సదస్సులో గూడూరు, కోట, వాకాడు ప్రాంతాల నాయకులు తమ ప్రాంతాల్లో పార్టీ కార్యకలాపాల పురోగతి, సభ్యత్వ విస్తరణ, ప్రజా పరిచయ కార్యక్రమాలు, మహిళా–యువ శక్తి విస్తరణ వంటి అంశాలపై నివేదికలు సమర్పించారు. రాబోయే రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని పార్టీ అమలు చేయాల్సిన వ్యూహాలపై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి అల్లం బాబు, కొణిదల ముని గిరీష్, చంద్ర నీల్, ఇంద్రవర్ధన్, జమ్మల్ భాయ్, ఎస్. నయీం తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక

**- పాత జ్ఞాపకాలను నెమరేసుకున్న ఓల్డ్ స్టూడెంట్స్**



**రాయచోటి–సూర్య వాస్తవం, డిసెంబర్ 7:** పూర్వపు విద్యార్థుల కలయిక అంటే ఒకే పాఠశాల లేదా కళాశాలలో చదువుకున్న పాత విద్యార్థులు ఒక చోట చేరి, పాత జ్ఞాపకాలను నెమరు వేసుకోవడం, ఒకరి యోగక్షే మాలను తెలుసు కోవడం, గురువులను సన్మానించడం, తమ ప్రస్తుత జీవితాల గురిం చి పంచుకోవడం వంటి కార్య క్రమాలు ఈమధ్యఅక్కడక్కడా జరుగుతున్నాయి. అందులో భాగంగానే రాయచోటి నియో జకవర్గం పరిధిలోని మండల కేంద్రమైన గాలివీడు లోని ఎస్కే ఫంక్షన్ హాల్లో1982–83బ్యాచ్ పూర్వపు విద్యార్థులంద రూ కలిసి ఆదివారం”ఆత్మీయ కలయిక” సమావేశాన్నిఏర్పాటు చేసుకున్నాను దీని ద్వారా పాత స్నేహితులు, గురువులతో అనుబంధాన్నిబలపరుచుకోని, చదువుకున్న రోజుల్లో జరిగిన సరదాలు, అల్లర్లుగుర్తు చేసుకుంటూ జ్ఞాపకాలు పంచుకోవడం జరిగింది.ఎక్కడో దూరంగా ఉన్న స్నేహితులు, ఉపాధ్యా యులను మళ్లీ కలిసి ఆత్మీ యంగా పలకరించుకోని బంధాలనుబల పరుచుకున్నారు. ఉద్యోగాలు, వ్యాపారాలు, కుటుం బాలగురించి మాట్లాడుకుంటూ ప్రస్తుత విషయాలు తెలుసుకు న్నారు.తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను గౌరవించి సన్మానించారు.

ఈసమావేశంలో పూర్వపు విద్యార్థులు గాలివీడు మండలంలో సామా జిక సేవ కార్యక్రమాలు చేపట్టా లని సంయుక్తంగా నిర్ణయం చేసుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థుల జ్ఞాపకార్థం గ్రూప్ ఫోటో దిగారు.



## గుంతకల్లు నియోజకవర్గ యాదవుల ఆత్మీయ సమ్మేళనం



**గుత్తి –సూర్య వాస్తవం, డిసెంబర్ 7:** పట్టణంలోని తాడపత్రి రోడ్డు వద్ద ఉన్న శ్రీకృష్ణ మందిరం ఆవరణలో గుంతకల్లు నియోజకవర్గ స్థాయి యాదవుల ఆత్మీయ సమ్మేళనం జిల్లా అధ్యక్షుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో యాద వుల ఐక్యత మరింత బలపడాలని నాయకులు పిలుపునిచ్చారు.సమా వేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎ న్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు యా దవులకు తగిన ప్రాధాన్యత ఇవ్వా లని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో యాదవ అభ్యర్థులు స్వతంత్రులుగా బరిలోకి దిగిపోయి విజయం– పరాజ యాలను ప్రభావితం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రామకృష్ణయాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి లాయర్ రాజశే ఖర్ యాదవ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణ స్వామి యాదవ్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహులు యాద వ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ యాదవ్,రాష్ట్ర యాదవ సంక్షేమ సం ఘం డైరెక్టర్ ఆమ్లెట్ మస్తాన్ యాద వ్,గుత్తి మండల యాదవ సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు యాదవ్, రాష్ట్ర యువజన కార్యదర్శి గురు ప్రసాద్ యాదవ్,గుత్తి మున్సిపాలిటీ వైస్ చైర్పర్సన్ వరలక్ష్మి యాదవ్,మ హిళా ఉపాధ్యక్షురాలు రాధా యాదవ్, ఉపాధ్యక్షులు శంకర్ మహదేవ్, నంద్యాల శ్రీనివాసులు,అశోక్, తిరు పాల్, వీరాంజ నేయులు, నంద్యాల ఆదిరెడ్డి యాదవ్, నరసింహులు, ఇసు రల్లపల్లి కిట్ట,సెక్రెటర్లు సూర్యనారాయణ,బలరాముడు, మెకానిక్ రాము మాధవయ్య, ట్రెజరర్లు చిన్న ఓబయ్య యాదవ బంధుమిత్రులు భారీగా పాల్గొన్నారు.



## 'మన శంకర వరప్రసాద్‌గారు' నుంచి రెండో పాట విడుదల

మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'మన శంకర వరప్రసాద్‌గారు' నుంచి చిత్ర బృందం మరో అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమా నుంచి తాజాగా 'శశిరేఖ' అనే రెండో పాటను విడుదల చేశారు. ఇప్పటికే రిలీజైన 'మీసాల పిల్ల' పాట చార్ట్‌బస్టర్‌గా నిలిచిన నేపథ్యంలో, రెండో పాటపై నెలకొన్న అంచనాలను అందుకుంటూ ఈ గీతం శ్రోతలను ఆకట్టుకుంటోంది. వినడానికి ఎంతో ఆహ్లాదకరంగా ఉన్న ఈ మెలోడీకి భీమ్స్ సిసిరోలియో స్వరాలు సమకూర్చారు. ప్రముఖ గేయ రచయిత అనంత శ్రీరామ్ అందించిన సాహిత్యం పాటకు ప్రాణం పోసింది. ఈ గీతాన్ని భీమ్స్‌తో కలిసి ప్రముఖ ఫోక్ సింగర్ మధుప్రియ ఆలపించారు. భాను మాస్టర్ కొరియోగ్రఫీ అందించగా, ఇందులో చిరంజీవి, నయనతార సంప్రదాయ వస్త్రధారణలో చాలా అందంగా కనిపించారు. వీరిద్దరి ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో విక్టరీ వెంకటేశ్ మరో కీలక పాత్రలో నటిస్తున్నారు. కేథరిన్ థ్రెసా మరో కథానాయిక. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల, వి. హరికృష్ణ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. వరుస అప్‌డేట్లతో సినిమాపై అంచనాలు అంతకంతకూ పెరుగుతున్నాయి.

## ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి ఫస్ట్ సింగిల్...




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా నుంచి అప్‌డేట్ వచ్చేసింది. ఈ సినిమాలోని మొదటి పాట ప్రోమోను డిసెంబర్ 9న సాయంత్రం 6:30 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. 'గబ్బర్ సింగ్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత పవన్ కల్యాణ్, దర్శకుడు హరీష్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. ఈ క్రేజీ ప్రాజెక్టుకు రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండటం మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. "మీరు ప్రేమించిన, ఈలలు వేసిన పవర్ స్టార్ ఇప్పుడు మరింత శక్తి, సరికొత్త యాటిట్యూడ్‌తో రాబోతున్నారు" అంటూ చిత్ర యూనిట్ ఈ పాటపై అంచనాలను పెంచింది. ఈ పాటను ప్రముఖ బాలీవుడ్ సింగర్ విశాల్ దద్లానీ ఆలపించగా, భాస్కరభట్ల సాహిత్యం అందించారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో పవన్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. తాజా ప్రకటనతో పవర్ స్టార్ అభిమానుల్లో పండగ వాతావరణం నెలకొంది. డీఎస్పీ మ్యూజికల్ బ్లాస్ట్ ఎలా ఉండబో తోందోనని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

## వారణాసిలో మహేష్ ఉసెన్ బోల్ట్ లా!



: ఎస్ ఎస్ ఎంబీ 29 వారణాసి ఓ అడ్వెంచర్ థ్రిల్లర్. ఆఫ్రికన్ అడవుల నేపథ్యంలో సాగే స్టోరీ. రామాయణంలో రాముడి పాత్రను స్ఫూర్తిగా తీసుకుని మహేష్ పాత్రని తీర్చి దిద్దుతున్నారు. మరి అడవుల నేపథ్యంలో సాగే కథకు..రాముడికి ఎలాంటి లింక్ ఉంటుందన్నది వెయిట్ అండ్ సీ. ఇందులో మహేష్ ఓ సాహసకుడి పాత్రలో కనిపించనున్నాడు. అడవిలో అతడో హంటర్. రాజమౌళి గత చిత్రాల్లో హీరోల పాత్రలకు పూర్తి భిన్నంగా మహేష్ రోల్ ఉంటుంది. హాలీవుడ్ అడ్వెంచర్ థ్రిల్లర్ లాగే ఉంటుందని అంచనాలున్నాయి. ఈనేపథ్యంలో మహేష్ రోల్ పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. సూపర్ స్టార్ రన్నింగ్ స్పెషలిస్ట్: అతడు ఎంత కొత్తగా కనిపిస్తాడని ఒకటే డిబేట్ నడుస్తోంది. లుక్ నుంచి మహేష్ పాత్రను మలిచే తీరు పై చర్చ జరుగుతోంది. అలాగే మహేష్ మంచి రన్నర్ కూడా. రోజు వ్యాయామంలో భాగంగా గంట పాటు గ్యాప్ ఇవ్వకుండా పరిగెడతాడు. మహేష్ బ్యూటీ సీక్రెట్ కూడా అదే. రన్నింగ్ తో ఎన్నో ప్రయోజనాలు. మంచి ఆరోగ్యంతో పాటు.. .అందం సొంతమవుతుంది. మహేష్ రన్నింగ్ రెగ్యులర్ గా ఉండదు. రన్నింగ్ లో అతడి కంటూ ఓ స్టైల్ ఉంటుంది. అతడు స్టైల్ ని మరే నటుడు రీప్లేస్ చేయలేనిది. ప్రభాస్, చరణ్, ఎన్టీఆర్, బన్నీ కొంత మంది స్టార్లు ఉన్నారు. బోల్ట్ తో మహేష్ పోలిక: వీళ్లు చాలా సినిమాల్లో ఛేజింగ్ సన్నివేశాల్లో నటించారు. కానీ వారి రన్నింగ్ కు రాని గుర్తింపు మహేష్ పరుగుకి వచ్చింది. ఇండస్ట్రీ సహా ప్రేక్షకులు మహేష్ రన్నింగ్ గురించి ప్రత్యేకంగా మాట్లాడుకుంటారు. ఇలాంటి రన్నింగ్ సన్నివేశాలు రాజమౌళి యాక్షన్ అడ్వెంచర్ లో కొదవుండదు. సాహసుకుడి రోల్ కాబట్టి? జంగిల్ లో మహేష్ వేటాడే సన్నివేశాలెన్నో ఉంటాయి. తాజాగా మహేష్ రన్నింగ్ ని జమైకా చిరుత పులి ఉసెన్ బోల్డ్ తో పోల్చుతున్నారు. మహేష్ రన్నింగ్ స్టైల్ అచ్చంగా బోల్డ్‌ని పోలి ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. మరి ఈ పోలికపై రాజమౌళి ఏమంటాడో చూడాలి. బోల్ట్‌ని దించేస్తే సరి: అతడు అంగీకరిస్తే? ఆ స్టైల్ ని జక్కన్న తెలివిగా ఎన్ క్యాష్ చేస్తాడు. బోల్ట్ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఫేమస్. వారణాసి కూడా 120 దేశాల్లో రిలీజ్ అయ్యే చిత్రం. కాబట్టి తన సినిమా ప్రచారం కోసం బోల్ట్ ని దించేసినా? ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. బోల్డ్ ని మహేష్ ని పక్క పక్కన నిలబెట్టి ఓ ఈవెంట్ చేస్తే? పాన్ వరల్డ్ కే సినిమా రీచ్ అవుతుంది. హాలీవుడ్ వేదికలపైనా ఈ చిత్రాన్ని ప్రమోట్ చేయాలని రాజమౌళి ప్లాన్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బోల్డ్ ని దించడం రాజమౌళికి పెద్ద పనేం కాదు.



### ఔను.. నా వివాహం రద్దయింది

## ఇన్‌స్టా ఖాతాలో ప్రకటించిన స్మృతి మంధాన





భారత మహిళా క్రికెట్ జట్టులో స్టార్ క్రికెటర్ స్మృతి మంధాన వివాహం రద్దయింది. ఈ విషయాన్ని స్మృతి మంధాన స్వయంగా తన ఇన్ స్టా ద్వారా వెల్లడించింది. ఈ విషయాన్ని ఇంతటితో వదిలేయాలంటూ అభిమానులు, మీడియాకు ఆమె విజ్ఞప్తి చేసింది. మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్ తో కొంతకాలంగా డేటింగ్ లో ఉన్న స్మృతి మంధాన ఇటీవల పెళ్లిపీటలు ఎక్కేందుకు సిద్ధమైంది. ఈ నెల 23న వివాహానికి ముంబైలో ఏర్పాట్లు కూడా జరిగాయి. సంగీత్, మెహందీ వేడుకలు ఘనంగా జరగగా.. చివరి నిమిషంలో వివాహం ఆగిపోయింది.

స్మృతి తండ్రి శ్రీనివాస్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరడంతో పెళ్లిని వాయిదా వేస్తున్నట్లు ఆమె మేనేజర్ ఓ ప్రకటన విడుదల చేశారు. అయితే, శ్రీనివాస్ మంధాన కోలుకుని ఆసుపత్రి నుంచి ఇంటికి చేరుకున్న తర్వాత కూడా వివాహానికి సంబంధించి ఎలాంటి ప్రకటన వెలువడలేదు. దీంతో స్మృతి, పలాశ్ ల వివాహం రద్దయినట్లేనని ప్రచారం జరిగింది. ఎంగేజ్‌మెంట్ ప్రపోజల్, హల్దీ, మోహందీ వేడుకలకు సంబంధించిన వీడియోలు స్మృతి తన సోషల్ మీడియా ఖాతాల్లోంచి తొలగించడంతో ఈ ప్రచారానికి ఊతమిచ్చింది. అయితే, ఈ వార్తలపై ఇటు స్మృతి కానీ అటు పలాశ్ కానీ స్పందించలేదు. పలాశ్ కుటుంబం మాత్రం వివాహం జరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేసింది.

**స్మృతి సందేశం ఇదే..**

'నా వ్యక్తిగత జీవితాన్ని బయటి ప్రపంచానికి చూపించడానికి నేను ఇష్టపడను. అయితే, కొన్నిరోజులుగా నా జీవితంపై వదంతులు వస్తున్న క్రమంలో స్పందించాల్సి వస్తోంది. పలాశ్ తో నా వివాహం రద్దు అయింది.

ఈ విషయాన్ని నేను ఇంతటితో వదిలేస్తున్నా. మీరూ వదిలేయండి. ఇరు కుటుంబాల ప్రైవసీని అందరూ గౌరవించాలని రిక్వెస్ట్ చేస్తున్నా. ఇక నా దృష్టంతా క్రికెట్ పైనే... జాతీయ జట్టుకు శక్తిమేర సేవలు అందిస్తాను' అంటూ స్మృతి తన పోస్టులో వివరించింది.

# డ్రగ్స్ వద్దు బ్రో-సైకిల్ తొక్కు బ్రో....

## - అనంతపురం జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన సైకిల్ ర్యాలీ
## - సైక్లింగ్ లో పాల్గొన్న జిల్లా ఎస్పీ పి.జగదీష్, డిస్కవర్ అనంతపురం అనిల్

**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 7 :** ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఈగల్ విభాగం ఆకే. రవికృష్ణ సూచనలు మేరకు... యువతను మత్తు పదార్థాల మాయాజాలం నుంచి దూరంగా ఉంచి, ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరచే లక్ష్యంతో అనంతపురం నగరంలో "డ్రగ్స్ వద్దు బ్రో- సైకిల్ తొక్కు బ్రో" అవగాహన సైకిల్ ర్యాలీ ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీయస్ స్వయంగా ర్యాలీని ప్రారంభించి ఆయన సైకిల్ తొక్కుతూ ర్యాలీలో ముందుండసాగారు. ఈ ర్యాలీ జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ప్రారంభమై అంబేద్కర్ సర్కిల్, సప్తగిరి సర్కిల్, సుభాష్ రోడ్డు, క్లాక్ టవర్, ఎన్టీఆర్ సర్కిల్, శ్రీకంఠం సర్కిల్, పాతవూరు, తాడిపత్రి బస్టాండు, గాంధీబజార్, సంగమేష్ సర్కిల్ మీదుగా కలెక్టరేట్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... "డ్రగ్స్ ...యువత భవిష్యత్తును దెబ్బతీసే తీవ్రమైన సమస్య. ఈ ర్యాలీ వంటి కార్య క్రమాలు యువతలో అవగాహన పెంచడంతో పాటు, ఆరోగ్య కరమైన అలవాట్లను ప్రోత్సహిస్తాయి" అని అన్నారు. ఆకతాయి తనంగా, కిక్ కోసం తీసుకునే ఈ గంజాయి, మాదక ద్రవ్యాలు మరణానికి తీసుకెళ్తాయని, స్నేహితులు, సహచరులు అడిగారని, ఒత్తిడి నుండి బయటకు రావాలని ఈ డ్రగ్స్‌కి అలవాటు పడితే క్రమంగా అది మిమ్మల్ని బానిసలుగా మార్చి, మీ జీవి తాలను చిత్తు చేస్తాయని కావున జాగ్రత్త వహిం చాలన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి తల్లి బాధ్యత తీసుకోవాలని, పిల్లల నడవడికను, ప్రవర్తనను సరి చేయవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉన్నదని తెలిపారు. ప్రజలు ఫిట్ గా ఉండాలంటే సైకిల్ తొక్కాలని ఎస్పీ పిలుపునిచ్చారు. మంచి శారీరక దారుఢ్యం వలన మనసు ప్రశాంతంగా ఉండి డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండే అవకాశం ఉందన్నారు. అందువలన యువత సైకిల్ తొక్కే వ్యాయామాన్ని నిరంతరం కొనసాగించాలని సూచించారు. ర్యాలీలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, క్రీడాకారులు, పోలీసు సిబ్బంది, ఎన్జీవోలు, మరియు స్థానిక యువత పాల్గొన్నారు. మార్గమధ్యంలో యువతకు







డ్రగ్స్ ప్రమాదాలు, మానసిక- శారీరక ఆరోగ్యంపై దుష్ప్రభావాలు గురించి నిపుణులు సూచనలు ఇచ్చారు

ఎవరైనా గంజాయి వినియోగం, విక్రయం , సరఫరా వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే వెంటనే 1972 టోల్ ఫ్రీ నెంబర్‌కి గాని, డయల్ 112 నంబర్‌కి గాని, స్థానిక పోలీస్ వారి దృష్టికి గానీ తీసుకురావాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచ బడతాయని పోలీస్ అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, మహిళా డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, డిటిసి డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, డిస్కవర్ అనంతపురం అనిల్‌తో పలు స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, సి.ఐ లు వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, రాజేంద్రనాథ్ యాదవ్ , జగదీష్ , శేఖర్, ఆర్ ఐ పవన్ కుమార్, ఈగల్ విభాగం సి.ఐ జయపాల్ రెడ్డి, ఆర్ ఎస్ఐ హనుమంతు, ఆర్ ఎస్ఐలు హోంగార్డ్ ఇన్చార్జి అండ్ రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం సభ్యులు జాఫర్, బాబ్జాన్, మగ్బూల్, రమేష్ నాయక్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, గాండ్ల హరినాథ్, లక్ష్మీనారాయణ, శివ, జిల్లాలోని హోంగార్డులు, ఏ.ఆర్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ వాహన
# డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రవీంద్ర

## - రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.పాపారావు వెల్లడి

**అనంతపురం టౌన్ - సూర్య వాస్తవం, డిసెంబర్ 7 :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం జిల్లా నూతన అధ్యక్షుడిగా రవీంద్ర ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నాడు అనంతపురంలోని స్థానిక అసోసియేషన్ కార్యాల యంలో జరిగిన ఎన్నికల్లో రవీంద్ర ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నకల అధికారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.పాపారావు ప్రకటించినారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ..... రాష్ట్ర సంఘ నియమ నిబంధనలకు అనుగుణంగా ముందుగా ఎన్నికల నోటిఫికేషన్‌ను ప్రకటన చేసి, ఎన్నికల బై లాస్ అనుగుణంగా ఎన్నికలు జరిపామన్నారు. నూతన అధ్యక్షులుగా రవీంద్ర ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనదనీ జిల్లా కార్యవర్గ



సభ్యులను కూడా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.ప్రధాన కార్యదర్శిగా సి. కె లక్ష్మన్న, కోశాధికారిగా భాష, గౌరవ అధ్యక్షులు శ్రీ రామ్ గోపాలు, అసోసియేట్ అధ్యక్షులుగా డెవిడ్, ఉపాధ్యక్షులుగా పి.మాభు సాహబ్, శ్రీనివాసుల నేహ్రు నీ ఎన్నుకున్నారు.సహాయకార్యదర్శి పెంచలయ్య (ఫైర్ డిపార్ట్మెంట్) ఆర్గనైజింగ్ కార్యదర్శిగా సురేష్ (ఫైర్ డిపార్ట్మెంట్) కార్యవర్గ సభ్యులు వెంకటరమణ వారి కార్యవర్గ సభ్యులుగా నియమించారు. అయితే అనంతపురము జిల్లా మాజీ అధ్యక్షులు. రమేష్ బాబు రెండున్నర సం., లు ఎన్నికలు నిర్వహించకుండా నిన్న రాష్ట్ర సంఘ అనుమతులు లేకుండా మరియు సంఘ నిబంధనల నియమావళిని తుంగలో తొక్కి రాష్ట్ర డ్రైవర్స్ సంఘసభ్యులకు కూడా ఎటువంటి సమాచారశ్రీ లేకుండా, పొరుగు జిల్లాలలో సభ్యత్వము లేని వారిని తీసుకోని వచ్చి నేనే జిల్లా అధ్యక్షులు అని చెప్పుకొని 6 గురు జిల్లా సంఘ సభ్యల సమక్షంలో ఎన్నికలు జరిగినట్లు, తనే అనంతపురము జిల్లాకు ఏకగ్రీకంగా ఎన్నికైనట్లు పలు పత్రిక ద్వారా తెలిపారు. కానీ ఆ ఆరుగురు సభ్యులలో ఇద్దురు సభ్యులు ఆదివారం జరిగిన ఎన్నికలకు హాజరుకావడం జరిగిందనీ శనివారం నాడు జరిగిన ఎన్నికలు పూర్తిగా బై లాస్ కు విరుద్ధంగా నిర్వహించడం జరిగిందని వారు తెలియజేశారు.



# అర్బన్ మీసేవ ఉద్యోగులు విధుల్లోకి తీసుకోవాలి

## - ఆధ్యాత్మిక ప్రాంతమైన గరుడ సర్కిల్ నుంచి సైకిల్ యాత్ర ప్రారంభించిన సిఐటియు



**తిరుపతి టౌన్-సూర్య వాస్తవం, డిసెంబర్ 7 :** గత ప్రభుత్వ హయాంలో తొలగించిన ఏపీ ఇ ఈ(మీ)సేవా ఉద్యోగులను... తాము అధికారంలోకి రాగా నే విధుల్లోకి తీసుకుంటామని యువగళం పాదయాత్రలో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ ఆదివారం అలిపిరి సమీపంలోని గరుడ సర్కిల్ వద్ద సిఐటియు అనుబంధ సంస్థ అయిన ఎపి ఇ (మీ)సేవ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సైకిల్ యాత్రను సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టి సుబ్రహ్మణ్యం జెండా ఊపిప్రారంభించారు. ఈ సందర్భంగా టి సుబ్రమణ్యం మాట్లాడుతూతిరుపతిలోని అలిపిరి ఆధ్యాత్మిక ప్రాంతమైన గరుడ సర్కిల్ నుంచి.అమరావతి వరకు చేపట్టనున్న పునర్జీవన సైకిల్ యాత్ర లో చేస్తున్నట్టు వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మానస పుత్రిక అయిన అర్బన్ మీసేవ లో పనిచేసే ఉద్యోగులను విధుల్లోకి తీసుకుంటామని ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకటించారు. కూటమి ప్రభుత్వ అధికారులు వచ్చి 19 నెలలు అవుతున్న కనీసం వారి సమస్య పట్టించుకోకపోవడంతోనే ఈ సైకిల్ యాత్ర చేస్తున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఈ గవర్నెన్స్ పాలన అభ్యున్నతికి కృషి చేస్తున్న అర్బన్ మీసేవ ఉద్యోగుల పట్ల సానుకూలంగా స్పందించి తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు వారు చేసే ఆందోళనకు సిఐటి లాల్సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు.

ఏపీ ఈ మీ సేవ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా సేవలందించామని అయితే వైసిపి పాలనలో సచివాల వ్యవస్థ తీసుకురావడం వల్ల కార్బన్ మీసేవ ఉద్యోగులను రాష్ట్రవ్యాప్తంగా 607 మందిని తీసివేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ అర్బన్ మీసేవ ఉద్యోగం ప్రభుత్వం వచ్చిన వెంటనే తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆ హామీని ఎంతవరకు నిలబెట్టుకోలేదని గుర్తు చేశారు. జియో నెంబర్ 136 ప్రకారం అర్బన్ మీసేవ ఉద్యోగులను తీసుకుని ఉంటామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని అయితే అధికారులు ఆ ఫైలు ముందుకు తీసుకుపోవడం లేదన్నారు. ఉద్యోగులను వీధిలో తీసుకోవాలని కోరుతూ ఆధ్యాత్మిక ప్రాంతమైన తిరుపతి గరుడ సర్కిల్ నుంచి సైకిల్ యాత్ర శాంతియుతంగా నిర్వహిస్తున్నామని చెప్పారు

రాష్ట్ర ప్రభుత్వం ఈ సైకిల్ యాత్ర విజయవాడకు చేరుకో ఉన్నాయి లోపు సమస్యను పరిష్కరించాలని లేదంటే ఉద్యమాన్ని కార్యక్రమం ఉద్ధృతం చేస్తామన్నారు ఎపి ఇ సేవ ఎంప్లాయీస్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాలసుబ్రమణ్యం, రామకృష్ణారెడ్డిలు మాట్లాడుతూ2003 నుంచి 18 ఏళ్లుగా 170 ప్రభుత్వ అర్బన్ 'మీ' సేవ కేంద్రాల్లో విధులు నిర్వహించిన 607 మంది ఉద్యోగులను గత ప్రభుత్వ పాలనలో తొలగించటం జరిగిందని ఆరోపించారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ సైకిల్ యాత్ర తిరుపతి నుంచి రేణిగుంట మీదుగా శ్రీకాళహస్తి నాయుడుపేట గూడూరు నెల్లూరు మీదుగా గుంటూరు నుంచి అమరావతికి చేరుకుంటుంది.సైకిల్ యాత్రలో. ఆ సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రవి కిరణ్, పవన్ కుమార్, జిల్లా నాయకులు వెంకటరమణ శ్రీధర్, భాస్కర్, మోహిని, రేవతి, సురేష్ , మోహిని, బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు

# భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ

**తిరుపతి -సూర్య వాస్తవం, డిసెంబర్ 7 :** 25వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు సాంస్కృతిక పోటీలు 6 7 తేదీలలో వేమన విజ్ఞాన కేంద్రంలో నిర్వహించడం జరిగింది.6 7 తేదీలలో చిత్రలేఖనం, చదరంగం, షాట్స్, జానపద నృత్యాలు ,అభ్యుదయ గీతాలు, డిబేట్ 6రకాల పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేవివి జిల్లా కార్యదర్శి రెడ్డప్ప. కే నేతాజీ జర్నలిస్ట్ రావడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ...12 13 14 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్ఎఫ్ఐ 25వ మహాసభలు తిరుపతి నగరంలో కచ్చాపి ఆడిటోరియంలో జరుగుతున్నాయని మహాసభలో జయప్రదం చేయడం కోసం వివిధ రకాల సాంస్కృత కార్యక్రమాలు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారని కనుక విద్యార్థులు తమ ప్రతిభను చాటి ఉన్నత స్థానాలకి ఎదగాలని మాట్లాడారు. ఈ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయడం కోసం విద్యార్థులకం కదలి రావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులందరూ పాల్గొనడం జరిగింది.




PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )